ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 09-06- 2026 | సంపుటి: 17, సంచిక: 66, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ



## సంక్షేమ రాజ్య నిర్మాణం..

# ప్రజాప్రభుత్వ లక్ష్యం

**తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం - రూ.110 కోట్లతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్**
**రూ..25 కోట్లతో ఎస్సీ హాస్టల్! - ఉద్యోగాల నోటిఫికేషన్లతో పాటు ఉచిత డిజిటల్ కోచింగ్**
**ప్రజా ప్రభుత్వ వినూత్న సంకల్పం - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

హైదరాబాద్, జూన్ 8 (ప్రజాకలం) : ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించేదిశగా కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టంగా ప్రకటించారు. లోయర్ ట్యాంక్ బండ వద్ద రూ. 110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ. 25 కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్ కు సబంధించి స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు సంబంధించి ఆర్థిక, పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ భవనాలు కేవలం భౌతికంగా కనపడేటువంటి ఒక కట్టడాలు మాత్రమే కాదు.. వేలాదిమంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ బలమైన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించ తలపెట్టిన 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్' స్థలాన్ని, ఆ తర్వాత కాచిగూడలోని

తరువాయి 2వ పేజీలో...

## కిషన్‌రెడ్డి ఇకనైనా

# డ్రామాలు ఆపు

## గుజరాత్‌కు ఎన్నాళ్ళు గులాంలుగా ఉంటారు?

**మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారు?**
**హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరు?**
**గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బంది..? : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, జూన్ 8 (ప్రజాకలం) : బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రోకి కేంద్రం నుంచి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ నిధులు ఎందుకు తీసుకురారు? అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారు? అని నిలదీశారు. హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరు? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బంది..? అని నిలదీశారు. గుజరాత్‌కు ఎన్నాళ్ళు గులాంలుగా ఉంటారు..? అని ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ మియాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.. భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ. 1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి..**

ప్రభుత్వానికి అండగా ఉంటామని మహిళలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోవడం వల్లే ఢిల్లీని పడావ్ పెట్టారని విమర్శించారు. ముంబైలో ట్రాఫిక్ జామ్, వర్షం వస్తే రోడ్లపైకే నీళ్లు వస్తాయని తెలిపారు. స్లమ్స్‌లో సదుపాయాలు లేక ముంబైలో నివసించే పరిస్థితి లేదని చెప్పారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌కు కంపెనీలు వచ్చాయని ప్రస్తావించారు. ఎయిర్‌పోర్టుకు ఎన్నిగంటల్లో చేరుకుంటామో కూడా చెప్పలేమని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## కలం కౌంటర్



## మహిళా శక్తి మహాసభకు

# సర్వం సిద్ధం

**- తెలంగాణ మహిళల ఆర్థిక సాధికారతకు మరో చారిత్రక మైలురాయి**
**- మహిళా శక్తి మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళలకు మంత్రులు సీతక్క పొన్నం ప్రభాకర్ పిలుపు**



హైదరాబాద్, జూన్ 8 (ప్రజాకలం) : తెలంగాణ మహిళా సాధికారత చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదిక కానుంది. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ నిర్వహిస్తున్న "మహిళా శక్తి మహాసభ"కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 25 వేల మంది మహిళలు హాజరుకానున్నారు.

తరువాయి 2వ పేజీలో...



## ప్రభుత్వ భూములను కాజేసేవారిపై

# ఉక్కుపాదం

**బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ అధికారులే భూదందాలకు పాల్పడ్డారు : మంత్రి పొంగులేటి**

**ఇందిరమ్మ ఇళ్ల స్థలపరిశీలనలో వెలుగు చూసిన భూదందా**
**హౌసింగ్ బోర్డు భూములను కాజేసిన డిప్యూటీ కలెక్టర్ రామునాయిక్ సస్పెన్షన్**
**సహకరించిన ఉద్యోగుల్లో ఒకరు డిస్మిస్, మరొకరు సస్పెన్షన్**
**ఉద్యోగం నుంచి శాశ్వత తొలగింపునకు చర్యలు**
**2016 నుంచి రాము నాయిక్ భూదందాలపై లోతైన దర్యాప్తు**
**సబ్ రిజిస్ట్రార్‌ల పాత్రలపై కూడా విచారణ**
**అక్రమ సేల్ డీడ్‌ల రద్దుకు మంత్రి పొంగులేటి ఆదేశం**

హైదరాబాద్, జూన్ 8 (ప్రజాకలం) : చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారులే కంచే చేను మేసినట్లుగా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని అటువంటి వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను అంగుళం కూడా ఆక్రమించేందుకు ప్రయత్నించినా, అలాంటి ప్రయత్నాలను ప్రోత్సహించినా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే వాటిని దోచుకునే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న రాము నాయిక్, 2013 నుంచి 2018 వరకు డిప్యూటేషన్‌పై హౌసింగ్ బోర్డులో ల్యాండ్ అక్విషన్ ఆఫీసర్ (ఎల్.ఎ.ఓ)గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సమయంలో అనేక భూ దందాలకు, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో తక్షణమే రామునాయిక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. హైదరాబాద్, క్యూర్ పరిధిలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల గుర్తింపు కోసం హౌసింగ్ బోర్డు భూములను పరిశీలిస్తున్న సమయంలో రాము నాయిక్ భూలీలలు బయటకు వచ్చాయని తెలిపారు. బహిరంగ మార్కెట్లో గజం రెండు లక్షల రూపాయిలకు పైగా విలువ

తరువాయి 2వ పేజీలో...

## రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను

# మరింత కట్టుదిట్టం చేయాలి

**నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తప్పవు : మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, జూన్ 8 (ప్రజాకలం) : రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్ లో రవాణా శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేసిన మంత్రి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా 10 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, రాష్ట్ర స్థాయిలో 2 స్పెషల్ స్క్వాడ్‌లను తనిఖీలు ముమ్మరం చేయనున్నాయి. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్న మంత్రి, విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులు, మినీ వ్యాన్‌లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## రైతులకు పారదర్శకంగా

# ఎరువుల పంపిణీ

**దేశానికే ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్**

- **రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రత్యేక యాప్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్న పొరుగు రాష్ట్రాలు**
- **యాప్ లో మరిన్ని మెరుగుదలలు, మీ సేవా కేంద్రాల ద్వారా మరియు టెలిఫోన్ ద్వారా కూడా బుకింగ్ సదుపాయం**
- **కేంద్రం అన్ని రకాల ఎరువుల సరఫరాలను fertilisers scales application system (FSAS) యాప్ అమలుకు నిర్ణయం**
- **రెండు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్న కేంద్రం**
- **ఇప్పటికే రాష్ట్రానికి చేరిన 3.89 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా**
- **కేటాయింపుల ప్రకారం జూన్ వరకు రావాల్సిన 6 లక్షల మెట్రిక్ టన్నుల కోసం నిరంతర ప్రయత్నాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**



హైదరాబాద్, జూన్ 8 (ప్రజాకలం) : రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

# చేతల్లో ప్రజా రంజక పాలన

**- మాటల్లో హరీష్ అబద్ధాల పురాణం**
**- ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి,జూన్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత తన్నీరు హరీష్ రావు ఒక పచ్చి అబద్ధాల కోరని, పదేళ్లపాటు అనుభవించిన అధికారం ఒక్కసారిగా చేజారిపోవడంతో వచ్చిన తీవ్ర నిరాశల్లోనే ఆయన మతిభ్రమించి కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో ఏర్పాటు చేసిన

తరువాయి 2వ పేజీలో...



ప్రజా కలం
మంగళవారం
జూన్ 9, 2026
www.prajakalam.in


# కిషన్‌రెడ్డి ఇకనైనా డ్రామాలు ఆపు

మొదటి పేజీ తరువాయి...

గతేడాది వారంపాటు నీళ్లలోనే చెన్నై ఉందని వివరించారు. కోల్‌కతా శాంతిభద్రతల గురించి చెప్పాల్సిన అవసరమే లేదని తెలిపారు. ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ఒక్కటే నగరంగా ఉంటే అనేక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పరిపాలనలో సమస్యలు తలెత్తకుండా 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. అమెరికా సిలికాన్ వ్యాలీతో మన సైబరాబాద్ పోటీపడుతోందని ఉద్ఘాటించారు.

**బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి..** గ్రేటర్ చుట్టూ నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారని తెలిపారు. మెట్రో, మూసీ ప్రక్షాళనకు అనుమతులు ఎందుకు తేవట్లేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి ఎంత లడాయి మనిషి అనేది అందరికీ తెలుసునని విమర్శించారు. కిషన్‌రెడ్డి డ్రామాలు ఆపాలని ఎద్దేవా చేశారు. తెలంగాణతో మహారాష్ట్ర సీఎం చర్చలకు రాకుండా.. అడ్డుకుంటున్నది బీజేపీనేనని ఆగ్రహించారు. సబర్మతి అద్భుతమన్న బీజేపీ నేతలు.. మూసీ ప్రక్షాళన చేయరా..? అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత ఒకాయన ఫామ్‌హౌస్‌కు వెళ్లారని విమర్శించారు. పదేళ్లపాటు కేసీఆర్, 12 ఏళ్లలో మోదీ ఏం చేశారో అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆర్ఎస్, బీజేపీ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎకరం రూ.200 కోట్లు పలుకుతున్న ప్రాంతంలో మౌలిక వసతులు అవసరమని చెప్పుకొచ్చారు. కార్పొరేట్ ఆఫీస్‌ల మాదిరిగానే కార్పొరేషన్ ఆఫీస్ నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో లక్ష LIG, MIG ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఎక్కడ నివసించేవారికి అక్కడే ఇళ్లు కట్టి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**రూ.1,674.74 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం..**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.1,674.74కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మియాపూర్‌లో రూ.161కోట్లతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.530కోట్లతో మియాపూర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే రూ.308కోట్లతో శేరిలింగంపల్లి ఆర్వోబీ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టారు. రూ.65.53కోట్లతో నిర్మించిన బాచుపల్లి ఫ్లైఓవర్‌కు సీఎం రేవంత్ ప్రారంభోత్సవం చేశారు. రూ.229 కోట్లతో ఓఆర్ఆర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు కోసం ప్రధాన వంతెన నిర్మాణం, ఓఆర్ఆర్ నుంచి కొత్త సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. రూ.110కోట్లతో శంకర్‌పల్లి రోడ్ MGIT నుంచి మణికొండ వరకు పైప్ లైన్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. రూ.29.25కోట్లతో కొల్లూరు ఇంటర్‌చేంజ్ సమీపంలోని రెండు రైల్వే ఓవర్ హెడ్స్ వరకు నాలుగు లేన్ల అప్రోచ్ ర్యాంపుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు. రూ.26.50కోట్లతో నానక్‌రామ్‌గూడ నుంచి గచ్చిబౌలి వరకు ఓఆర్ఆర్ ఎడమ వైపు ఉన్న ప్రధాన క్యారేజ్ వే విస్తరణకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికీ భూమిపూజ చేశారు. రూ.14.40కోట్లతో మాదాపూర్, నానక్‌రామ్‌గూడలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ కొబ్బరికాయ కొట్టారు. అనంతరం మియాపూర్‌లో 'ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక' బహిరంగ సభలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సభకు మంత్రి శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఎమెల్యేలు అరికెపూడి గాంధీ, మాల్ రెడ్డి రంగారెడ్డి, నవీన్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు నడుపుతున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలు రాష్ట్రంలో పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, అడిషనల్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్, జెటిసి చంద్రశేఖర్ గౌడ్, డిటిసి రవీందర్ కుమార్, వెంకట రమణ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

'నింబోలిఅడ్డా హాస్టల్' ప్రాంగణాన్ని సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అవతేకాక నింబోలిఅడ్డా వద్ద మూడు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు. ఈ భవనాలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో జ్ఞానం పొందాలనుకునే అందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడతాయని చెప్పారు. ఈ భవనాల నిర్మాణంకు సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఫైనాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు. నాలెడ్జ్ సెంటర్ లో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్ లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలగా నిలుస్తాయనే అశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇక్కడ నిర్వహించే కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థతో మారుమూల ప్రాంతాలకు చేర్చేలా బలమైన సాంకేతిక వ్యవస్థను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము చాలా స్పష్టంగా చెప్పాము.. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయి. ?భవిష్యత్తులో ఆయా శాసనసభ నియోజకవర్గాల్లోనే, అక్కడే వాళ్లకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు ఉన్నచోటనుంచే కదలకుండా కోచింగ్‌ను పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నాలెడ్జ్ సెంటర్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, కోట్లాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకునే ఒక నిరంతర విద్యా వేదికగా ఆయన అభివర్ణించారు. కూలీ నాలీ చేసుకునే తల్లిదండ్రులు, వ్యవసాయం చేసుకునే కుటుంబాలు, మధ్యతరగతి చిన్న వ్యాపారుల పిల్లలు.. పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్ వచ్చి ఇక్కడ వసతి ఖర్చుల భారాన్ని మోయలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడమే కాకుండా, నిరుద్యోగులు ఆయా ఉద్యోగాలను సాధించేలా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని ఈ నాలెడ్జ్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ ప్రధాన సెంటర్ నుంచి బెస్ట్ లెక్చరర్స్ చెప్పే పాఠాలను.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో నిర్మించబోయే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో, డిజిటల్ వ్యవస్థ ద్వారా విద్యార్థులు నేరుగా వీక్షించేలా ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు వివరించారు.

**రూ. 50 కోట్లు కేటాయింపు...** ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించే ఈ భవన సముదాయంలో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాళ్లు ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులతో ఇక్కడ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాన్ని పూర్తిగా తొలగించడం కోసం రూ.5 కోట్ల నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం 2016లోనే దీనికి శంకుస్థాపన చేసినప్పటికీ వివిధ కారణాల వల్ల నిర్మించలేకపోయిందన్నారు. మా ప్రజాప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో ఈ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి సంకల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.110 కోట్లని, ఈ ఏడాదే పనులు వేగంగా జరగడానికి బడ్జెట్ లోనే రూ.50 కోట్లను కేటాయించినట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమ ఆర్కిటెక్చర్, బెస్ట్ డిజైన్స్‌తో ఈ భవనాన్ని నిర్మించాల్సిందిగా సంక్షేమ శాఖకు ఆయన సూచించారు.

**నింబోలిఅడ్డా హాస్టల్ ఆధునికీకరణ**

ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచి ఎంతో మంది పేద విద్యార్థులకు ఆశ్రయమిచ్చి, ఉన్నత ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దిన కాచిగూడలోని 'నింబోలిఅడ్డా హాస్టల్' ను పూర్తిగా ఆధునికీకరణ చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి ప్రకటించారు.

బడ్జెట్ సమావేశాల్లోనే ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ హాస్టల్‌కు "బాబు జగ్జీవన్ రామ్ నాలెడ్జ్ సెంటర్" గా నామకరణం చేస్తున్నట్లుగా చెప్పారు. ఇక్కడ కూడా విజ్ఞానాన్ని వ్యాప్తి చేసేలా మరొక అద్భుతమైన నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమై ముందుకు వెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

ఈ పనులన్నింటినీ మరింత మెరుగ్గా ముందుకు తీసుకెళ్లడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలపై మేధావులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు ఎవరైనా సరే తమ విలువైన సలహాలు, సూచనలను నిరభ్యంతరంగా సంక్షేమ శాఖా మంత్రికి ఇవ్వవచ్చని చెప్పారు. ఈ పర్యటనలో సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ దీపక్ జాన్, ఇతర సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# చేతల్లో ప్రజా రంజక పాలన

మొదటి పేజీ తరువాయి...

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గత పాలనపై, ఆ పార్టీ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని, ఆరు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంతో నిబద్ధతతో అమలు చేస్తూ ప్రజా రంజక పాలన అందిస్తుంటే, దానిని ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి, ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తెలంగాణను, ఇక్కడి ప్రజల సంతోషాన్ని చూసి హరీష్ రావుకు నిద్రపట్టడం లేదని, అందుకే నిత్యం పత్రికల్లో, టీవీల్లో హెడ్‌లైన్స్‌లో నిలవడానికే అడ్డగోలు రాతలు రాస్తూ, కూతలు కూస్తున్నారని దుయ్యబట్టారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్న విజయ రమణారావు, అందులో భాగంగానే రైతు డిస్కంలతో సోలార్ పంపు సెట్లను పెద్ద ఎత్తున ప్రోత్సహించి వ్యవసాయ రంగానికి పగటిపూటే నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు విద్యుత్ ఆదా చేయడానికి ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. ఈ సరికొత్త సోలార్ విధానం ద్వారా రైతులకు పెట్టుబడి భారం తగ్గడమే కాకుండా, రాష్ట్రంలో భవిష్యత్తు విద్యుత్ అవసరాలను తీర్చవచ్చని వివరించారు. రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ఒకవేళ రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే రాబోయే ఎన్నికల్లో తాము పోటీ చేయబోమని తాము బహిరంగంగా సవాల్ విసిరితే, ఆ సవాల్‌ను స్వీకరించే దమ్ము లేక హరీష్ రావు కానీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కానీ ఎందుకు నోరు మెదపడం లేదని, వారి వద్ద సమాధానం ఉంటే ప్రజల ముందుకు వచ్చి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన చారిత్రాత్మక అవినీతిపై విజయ రమణారావు మాట్లాడుతూ రీడిజైనింగ్ పేరుతో ప్రాజెక్టు వ్యయాన్ని వేల కోట్లకు పెంచేసి, మేడిగడ్డ బారేజ్ కుంగిపోయేలా దారుణమైన నాణ్యతా లోపాలకు కారణమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాళేశ్వరం పేరుతో ఏకంగా లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకున్న మామా అల్లుళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడే కనీస నైతిక హక్కు లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టి, రాష్ట్రాన్ని దివాళా తీయించిన బీఆర్ఎస్ నేతలు ఈరోజు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ఇకనైనా హరీష్ రావు తన పద్ధతి మార్చుకుని అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలని, మరోసారి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ఇలాంటి అసత్యాలు మాట్లాడితే ఊరుకునేది లేదని, ప్రజలను సమీకరించి తగిన బుద్ధి చెబుతామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గొవగాని సారయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మహిళా శక్తి మహాసభకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

రైతులకు అవసరమైన సమయంలో, అవసరమైన ప్రాంతంలో ఎరువులు అందుబాటులో ఉండేలా సాంకేతికతను వినియోగిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

తెలంగాణలో విజయవంతంగా అమలవుతున్న రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్ పనితీరును పరిశీలించిన అనంతరం, పొరుగు రాష్ట్రాలు కూడా ఇదే తరహాలో ప్రత్యేక యాప్‌లను రూపొందించే దిశగా చర్యలు చేపడుతున్నాయని మంత్రి తెలిపారు. రైతు సంక్షేమం, ఎరువుల పంపిణీలో పారదర్శకత, స్టాక్ నిర్వహణ వంటి అంశాల్లో తెలంగాణ నమూనా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందన్నారు.

రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్‌కు ఇప్పటికే కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రశంసలు లభించాయని తెలిపారు. ఎరువుల పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడం, రైతులకు సకాలంలో సమాచారం అందించడం, డీలర్ల వద్ద స్టాక్ లభ్యతపై స్పష్టత కల్పించడం వంటి అంశాల్లో ఈ యాప్ విశేష ఫలితాలను ఇస్తోందన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా యాప్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థను విస్తరించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కూడా ప్రయత్నాలు చేస్తోందని, ఈ వానాకాలం నుండి పలు రాష్ట్రాల్లోని పైలట్ జిల్లాల్లో కేంద్ర ఎరువుల యాప్ ఖీఖాూా అమలుచేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు.

రైతుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్‌లో మరిన్ని మార్పులు, మెరుగుదలలు చేపట్టామని మంత్రి తెలిపారు. జిల్లా వారీగా డీలర్ల స్టాక్ నిర్ధారణకు షెడ్యూలింగ్ వ్యవస్థ, మండల మ్యాపింగ్ సదుపాయం, మీ సేవ కేంద్రాల ద్వారా మరియు టెలిఫోన్ ద్వారా ఎరువుల బుకింగ్ విధానం, రైతుల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. రైతులకు మరింత సులభంగా, వేగంగా సేవలు అందించడమే ఈ మార్పుల లక్ష్యమన్నారు.

ఈ యాప్ ద్వారా రైతులు తమ ప్రాంతంలోని డీలర్ల వద్ద అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను ముందుగానే తెలుసుకునే అవకాశం కల్పించామని మంత్రి వివరించారు. ఏ డీలర్ వద్ద ఎంత స్టాక్ ఉందో రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారానే తెలుసుకోవచ్చన్నారు. దీంతో అనవసరంగా ఒక దుకాణం నుంచి మరొక దుకాణానికి తిరగాల్సిన అవసరం ఉండదని తెలిపారు. అలాగే ఎరువుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితులు తగ్గాయని, రైతులు తమకు అనుకూలమైన సమయంలో ఎరువులు పొందగలుగుతున్నారని చెప్పారు.

గతంలో ఎరువుల కొరత సమయంలో లేదా డిమాండ్ అధికంగా ఉన్న సందర్భాల్లో ఎరువులు పక్కదారి పట్టడం, కొందరు మధ్యవర్తులు లాభపడడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. ప్రస్తుతం ఫెర్టిలైజర్ యాప్ అమలుతో ప్రతి దశలో పారదర్శకత పెరిగి, ఎరువుల పంపిణీపై సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతోందన్నారు. రైతులకు న్యాయంగా, సకాలంలో ఎరువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటోందని మంత్రి తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున మొత్తం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర ఎరువులు మరియు రసాయనాల శాఖ మంత్రి శ్రీ జె.పి. నడ్డాకు పలుమార్లు లేఖలు రాశామని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఇప్పటి వరకు రాష్ట్రానికి 3.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా చేరిందన్నారు. మిగిలిన యూరియా కూడా సకాలంలో రాష్ట్రానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి ఢిల్లీలోని కేంద్ర శాఖల అధికారులు, ఎరువుల సంస్థలతో నిరంతరం సమన్వయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించామని చెప్పారు. అదేవిధంగా, పోర్టులకు చేరిన యూరియా నిల్వలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు త్వరితగతిన తరలించేందుకు ప్రత్యేక అధికారిని కూడా నియమించామని తెలిపారు. రైతులకు అవసరమైన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందేలా ప్రతి దశను ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు. ఇలాంటి రైతు సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రతిపక్షాలు రాజకీయ కోణంలో చూడడం బాధాకరమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. రైతులకు మేలు జరిగే ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం, అపోహలు సృష్టించడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం ప్రతిపక్షాల వైఖరిగా మారిందన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్‌పై కూడా బురద చల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రశంసించే విధంగా తెలంగాణ ప్రభుత్వం సాంకేతికత ఆధారిత వ్యవస్థను రూపొందిస్తే, దానిని అభినందించాల్సిందిపోయి విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం మానుకోవాలని హితవు పలికారు.

దీర్ఘకాలికంగా ఈ ఫెర్టిలైజర్ యాప్ దేశవ్యాప్తంగా రైతులకు ఎంతో మేలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల లభ్యతపై స్పష్టమైన సమాచారం, సమయపాలన, పారదర్శక పంపిణీ, అక్రమాల నియంత్రణ, రైతులకు సౌకర్యవంతమైన సేవలు వంటి అనేక ప్రయోజనాలు ఈ వ్యవస్థ ద్వారా అందుతాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# రైతులకు పారదర్శకంగా ఎరువుల పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి విస్తరణ, వ్యాపారాభివృద్ధి, నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఈ మహాసభ ప్రతీకగా నిలవనుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన సభలో వివరించనున్నారు. అదే వేదికపై మహిళా సంఘాలకు ప్రస్తుతం అందుతున్న రూ.5 లక్షల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. సభ సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.500 కోట్ల చెక్కులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఆర్టీసీ అద్దె బస్సుల హైర్ చార్జీల కింద రూ.20.30 కోట్ల చెక్కులు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా కొత్త బస్సుల కొనుగోలు కోసం టీజీఎస్ఆర్టీసీకి రూ.199 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిచ్చిన 553 బస్సులను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించనున్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వినూత్న నమూనా దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు కలిగిన రూ.10,700 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను సభలో వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను ప్రజలకు తెలియజేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహిళలు తమ సంఘాలకు చెందిన సొంత బస్సుల్లో హైదరాబాద్‌కు చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నారు. తెలంగాణ నలుమూలల నుంచి మహిళా శక్తి ఒకే వేదికపై సమీకృతం కానున్న ఈ మహాసభ, మహిళల ఆర్థిక ప్రగతి ప్రయాణంలో మరో చారిత్రక మైలురాయిగా నిలవనుంది.

# ప్రభుత్వ భూములను కాజేసేవారిపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

చేసే హైకోర్టు 5–6 గేట్ల మధ్య ఉన్న తెలంగాణ హౌసింగ్ బోర్డు కు చెందిన 33.53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయిక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు బయటపడింది. దీనిపై లోతైన విచారణ జరుపగా రాము నాయిక్ భూదందాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.

రామునాయిక్ హౌసింగ్ బోర్డు ఎల్.ఎ.ఓగా .. గతంలో హౌసింగ్ బోర్డులో వర్క్ ఇన్స్‌పెక్టర్ గా పనిచేసి ఉద్యోగం నుంచి తొలగింపబడిన ఇఫ్తాకర్ అహ్మద్ భార్య సుబియా సుల్తానా పేరిట ఈ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ డబ్బులు కూడా నేటి వరకు బోర్డుకు జమకాలేదు. ఈ భూమికి సంబంధించిన పత్రాలను బోర్డు అనుమతులను పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేసిన నాటి చార్మినార్ సబ్ రిజిస్ట్రార్ పై కూడా విచారణకు ఆదేశించామని మంత్రి తెలిపారు.

ఇదిలాఉండగా కాలక్రమంలో 2025 ఏప్రిల్ లో ఈ భూమిని సుబియా సుల్తానా మరొకరికి విక్రయించారు. ఈ మొత్తం వ్యవహారంపై కూడా ప్రభుత్వ పరంగా తగు విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. తీగలాగితే డొంక కదిలినట్లుగా రాము నాయిక్ అక్రమాలు ఒక్కొక్కటి బయటపడ్డాయని తెలిపారు.

రాము నాయిక్ భూ దందాలకు సంబంధించి 2017 నుంచి పలు కేసులు ఉన్నాయని, అప్పట్లో బి. ఆర్. ఎస్ పాలకులు, అధికారులు స్పందించలేదని మంత్రి తెలిపారు. విజయనగర్ కాలనీలో 400 చదరపు గజాలు, తుల్జాగూడలో 22 చదరపు గజాలు, లక్ష్మిగూడలో 130 చదరపు గజాలు, మహబూబ్ గంజ్‌లో 497 చదరపు గజాల స్థలాలను రామునాయిక్ పలువురి పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని వీటిపై ఇప్పటికే లోతైన విచారణ జరుపుతున్నామని తెలిపారు. ఈ కేసులలో సబ్ రిజిస్ట్రార్‌ల పాత్రపైనా కూడా విచారణ జరపాలని స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీని ఆదేశించామని తెలిపారు.

ప్రభుత్వ అధికారిగా అక్రమాలకు పాల్పడిన రామునాయిక్‌ను తక్షణమే సస్పెండ్ చేశామని, యుద్ధ ప్రాతిపదికన విచారణ పూర్తి చేసి అన్ని ఆధారాలను నిర్ధారించిన తర్వాత శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగిస్తామని ప్రకటించారు. రాము నాయిక్ భూ అక్రమాలకు సహకరించిన సూపరింటెండెంట్ వివేకానంద్ రిటైర్మెంట్ మరో పది సంవత్సరాలు ఉండగానే విధుల నుంచి శాశ్వతంగా తొలగించామని , మరో సూపరింటెండెంట్ బోనా నాయిక్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వ్యక్తులే వాటిని దోచుకునే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.

ప్రభుత్వ భూములపై కన్నేసిన వారెవ్వరినీ వదిలిపెట్టం. వారు ఎంతటి హోదాలో ఉన్నా, ఎంతటి పలుకుబడి కలిగి ఉన్నా చట్టం ముందు అందరూ సమానమే. ప్రజల ఆస్తులను కబ్జా చేయాలనే దురాలోచనతో వ్యవహరించే వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ఉద్యోగి అనే పేరుతో అక్రమాలకు పాల్పడితే శిక్ష మరింత కఠినంగా ఉంటుంది అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ప్రజల ఆస్తులను కబ్జా చేయాలనే దురాలోచనతో వ్యవహరించే వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ఉద్యోగి అనే పేరుతో అక్రమాలకు పాల్పడితే శిక్ష మరింత కఠినంగా ఉంటుంది" అని మంత్రి స్పష్టం చేశారు.

ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు, నకిలీ పత్రాలు సృష్టించేందుకు లేదా అధికార దుర్వినియోగానికి పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "ప్రభుత్వ భూములను కొల్లగొట్టే అధికారులకు ప్రభుత్వ సేవలో కొనసాగే అర్హత లేదు. ఇలాంటి వారిని గుర్తించి శాశ్వతంగా తొలగించే దిశగా చర్యలు తీసుకుంటాం.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పై గ్రామ సభ



రుద్రంగి, జూన్ 08, (ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో సర్పంచ్ గండి నారాయణ ఆద్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఇట్టి సభలో వివిధ శాఖ అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని ముఖ్య అంశాలను ప్రజలకు వివరించారు. గ్రామ పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ, వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, మురికి కాలువల గురించి చర్చించారు. తహశీల్దార్ పుష్పలత జనగణన 2027 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాలపై అవగాహన కల్పించగా, ఏఈవో జ్యోతి పంటల వికేంద్రీకరణ, పంట మార్పిడి, ఆధునిక సాగు పద్ధతుల గురించి రైతులకు సూచనలు అందించారు. పోలీసు శాఖ ఆద్వర్యంలో ఎస్ఐ మోతీరాం డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణపై చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నట్రాజ్, ఎంపిఓ రాజేశ్వర్, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత ఏపిఎం రజిత, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, కార్యదర్శి స్వామి, ఏఎన్ఎం రాజేశ్వరి, విజయ, టిఏ దనుంజయ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరి ఉన్నత విద్యను అభ్యసించండి



రుద్రంగి, జూన్ 08, (ప్రజాకలం ప్రతినిధి) పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కోరారు. సోమవారం మండలంలోని ఉమ్మడి మానాల గ్రామంలో లెక్చలర్లులు ఇంటింటి ప్రచారం నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రులను కలిశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, మెరుగైన ఫలితాలు, ప్రభుత్వం అందించే ఉచిత హల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మెరుగైన విద్యను పొందే అవకాశం ప్రభుత్వ కళాశాలల్లో ఉందని తెలిపారు. మానాల గ్రామంలోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఇంటర్మీడియట్ కోర్సులు, కళాశాలలో ఉన్న సౌకర్యాలు, భవిష్యత్ విద్యా అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు ఆసక్తి చూపగా, అక్కడికక్కడే అడ్మిషన్లు తీసుకున్నట్లు అధ్యాపకులు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ భార్గవి దేవి, లెక్చలర్లులు క్రిష్ణ, సుమన్, ఎ. రాజు, కే. రాజు, వికాస్, రాజ్ కుమార్, సాయి కుమార్, అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

## దివంగత ఫెరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో అన్నదానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం) దివంగత ఫెరోజ్ ఖాన్ జ్ఞాపకార్థం అతని స్నేహితులు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదాన నిర్వాహకుడు రవి మాట్లాడుతూ ఫెరోజ్ ఖాన్ ఎప్పుడు సేవ కార్యక్రమంలో ముందు ఉండేవారని ప్రతి రోజు మెట్ పల్లి బస్సు డిపో ప్రాంతంలో ఉదయం నిరుపేదలకు కూలీలకు టిఫిన్ అందించేవరని అని తెలిపారు. ఫెరోజ్ ఖాన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో రవి, విలోక్, రాజేశ్, శేఖర్, వెంకటేశ్, అనిల్, అజార్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ లో పట్టుబడిన వ్యక్తిని జైలుకు తరలించిన పోలీసులు

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు**

**- బుగ్గారం ఎస్సై జి సతీష్**



బుగ్గారం, జూన్ 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచనల మేరకు, ధర్మపురి సిఐ ఎలపాటి రామ్ నర్సింహరెడ్డి ఆద్వర్యం లో బుగ్గారం ఎస్సై జి. సతీష్, పోలీస్ సిబ్బంది తో బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనికిలో ధర్మపురి మండలం రామయ్యపల్లి గ్రామాని కి చెందిన గడ్డం రవి అను అతడు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం లో పట్టు బడడం తో బుగ్గారం పోలీసు వారు పరీక్ష చేసి గౌరవ ధర్మపురి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యేగి జానకి ముందు హాజరు పరచగా గడ్డం రవి కి మూడు రోజుల జైలు శిక్ష విధించినారు మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని జగిత్యాల సబ్ జైలు కు తరలించడం జరిగినది. ఈ సంద ర్భంగా ఎస్సై జి. సతీష్ మాట్లాడు తూ రోడ్డు పైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడు పాలని సూచిస్తూ మద్యం సేవించి వాహనం నడుపరాదని సీట్ బెల్ట్ తప్పకుండ ధరించాలని అతివేగం నివారించడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లి దండ్రులు జాగ్రత్త పడాలని ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని బుగ్గారం ఎస్సై జి సతీష్ తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో

# ప్రజల పాత్ర కీలకం

**– జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**– రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ**





మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం) శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకం అని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మోహన్‌రావుపేట గ్రామసభలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ గ్రామసభల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో నేరుగా మమేకమై ప్రజల భద్రత, యువత భవిష్యత్తు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మోహన్‌రావుపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రతా ప్రచారం గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. అదేవిధంగా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొంటూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్ నంబర్లు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, ఫేక్ కాల్స్, సందేశాలు, సోషల్ మీడియా లింకులు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై వేధింపుల నివారణ, ప్రజా ఆస్తుల పరిరక్షణ, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు వారి గ్రామం లో గల వరి కొయ్యలు కాల్చకూడదని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి, కోరుట్ల ఇన్చార్జి సిఐ సురేష్ బాబు, కోరుట్ల మండల తాహసిల్దార్ కృష్ణ చైతన్య ,మండల పంచాయతీ రాజ్ ఆఫీసర్ రాజశేఖర్, ఎస్ఐలు చిరంజీవి, రామచంద్రం, శ్రీధర్ రెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి ,మోహన్ రావు పేట గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతిక , ఉప సర్పంచ్ వెంకటేష్ , గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో రాయితీ కల్పించాలి


**- ప్రజావాణిలో టియూడబ్ల్యూజే ఐజేయు నాయకుల వినతి**



జగిత్యాల్ ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం)

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) పక్షాన సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలను ఆదేశించాలని డిఈవో రాముకు సూచించారు. సమస్య తెలుపగానే తక్షణం స్పందించిన అదనపు కలెక్టర్ కు జర్నలిస్టులు యూనియన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారీలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారన్నారు. జర్నలిస్టు వృత్తినే సామాజిక సేవగా భావిస్తూ పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారీ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల్ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ,సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్, చింత నరేష్, సభ్యులు రాజిరెడ్డి, గాండ్ల వేణు, మనోజ్, జగిత్యాల టౌన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శనిగారపు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి నారాయణరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అలిశెట్టి మదన్ మోహన్, లక్ష్మారెడ్డి, బుర్ర సత్య నారాయణ గౌడ్, క్రాంతి, రాజు నాయక్, భూషణం, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



**-జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**

పెద్దపల్లి,జూన్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం నల్ల పోచమ్మ వాడకు చెందిన ఎం.డి.శాబాన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ తెలిపారు.

గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన బి.శంకర్ తనకు దివ్యాంగుల ఫోటోలు వీల్ చైర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఓ కుశ రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన రవికుమార్ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న వాచ్మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ “దోస్త్” చివరి దశ రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈ నెల 15



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం) ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరడానికి “దోస్త్” ద్వారా మూడవ, చివరి దశలో అడ్మిషన్ లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ నెల 15వ తేదీ చివరి తేదీ అని జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే వేంకయ్య అన్నారు. ప్రిన్సిపాల్ వెంకయ్య మాట్లాడుతూ మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఫీజు 425 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, బీ.ఏ, బీకాం (కంప్యూటర్స్ కోర్సు)లలో చేరడానికి ఈనెల 15వ తేదీ చివరి తేదీ అని, కానీ వెబ్ ఆప్షన్ లకు మాత్రం 16 వ తేదీ చివరి తేదీ అని అన్నారు. ఇంటర్మీడియట్,ఒకేషనల్ , ఓపెన్ ఇంటర్ వంటి కోర్సులు ఉత్తీర్ణులైన విద్యార్థులు వెంటనే మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలన్నారు. ఈ ఏడాది ఉపకార వేతనాలు మాత్రం విద్యార్థుల బ్యాంకు ఖాతాలలోనే జమ అవుతాయని, అర్హులైన విద్యార్థులందరికీ ఉపకార వేతనాలు మంజూరవుతాయన్నారు. దోస్త్ మూడవ దశలోనే విద్యార్థులు విధిగా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనే ఎంపిక చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కే.వేంకయ్య తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల అకాడమిక్ కో–ఆర్డినేటర్ , బిల్ల రాజేందర్, దోస్త్ కో–ఆర్డినేటర్ ఏ.మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## భాదితులకు సత్వర న్యాయం

**- జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**- గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ**



జగిత్యాల్ ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం)

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి వినతులను స్వీకరించి, క్షేత్రస్థాయి పరిశీలన చేసి తక్షణ స్పందన అందిస్తున్నామని పేర్కొన్నారు.

## సూరారం గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక గ్రామ సభ

**- అధికారుల తో కలిసి పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి**

ఎండపల్లి, జూన్ 08 : ( ప్రజా కలం ప్రతినిధి )



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం సూరారం గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక గ్రామ సభ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమం లో భాగంగా సోమవారం రోజున సూరారం గ్రామం లో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం లో రైతులకు విద్యుత్ అంత రాయాలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకుని పని చేయాలని, వర్షాలవల్ల వచ్చే మురికి నీటివల్ల వచ్చే అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తాగు నీటిని శుద్ధి చేయడం, ఇళ్ళ వద్ద గుంతల లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, చెత్తను ఎక్కువ రోజులు నిల్వ లేకుండాచూసు కోవాలని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంర క్షించాలని ఆకాంక్షించారు. ఇంది రమ్మ ఇళ్లు అర్హులైన వారి ఆదరికి మంజూరు చేయిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కొడిపెల్లి కొమురమ్మ–శ్రీనివాస్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి దొండ కృపాకర్ ఆర్ ఐ అన్వేష్, విద్యుత్ ఏఈ బండి సమ్మయ్య, ఏ ఈ ఓ బలిజపెల్లి సందీప్, వార్డు సభ్యులు, గ్రామస్తులు మహిళలు గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ స్థలాన్ని ఆక్రమించి విక్రయిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజాకలం) ఎస్సారెస్పీ భూములను ఆక్రమించి విక్రయిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సోమవారం నాడు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో మెట్ పల్లి పట్టణంలోని 20 వార్డు మాజీ కౌన్సిలర్ షాకీర్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మెట్పల్లి పట్టణంలోని రబ్బాని పుర, డిడి నగర్ లో దాదాపు 800 మంది ఎస్సారెస్పీ స్థలాల్లో 40 ఏళ్ల నుండి నివసిస్తుండగా ప్రభుత్వం సైతం వారికి అన్ని సౌకర్యాలను కల్పించిందని తెలిపారు. అయితే ఇటీవల అధికారులు అండదండలతో 40 ఏళ్ల నుండి ఉంటున్న నిరుపేదలను గోవర్ధన అశోక్ అనే వ్యక్తి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయన వాపోయారు. గతంలోనే గోవర్ధన అశోక్ అనే వ్యక్తి తమ భూముల్లో మురికి కాలువలు ఎలా నిర్మిస్తారని అధికారులను ఇబ్బందులు గురిచేస్తే స్వయంగా అప్పటి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఇక్కడ నివసిస్తున్న కాలనీ ప్రజలకు మురికి కాలువలు వేయించారని తెలిపారు. ముఖ్యంగా డిమాండ్ స్థలాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలు తమవేనని, అందుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తన వద్ద ఉన్నావని సామాన్యులను ఇబ్బందుల గురిచేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నాడని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రంలో షాకిర్ కోరారు. ఈ కార్యక్రమంలో అజీమ్ అబ్దుల్ రహుఫ్ రాజు పాల్గొన్నారు

ప్రజా కలం
మంగళవారం, జూన్ 9, 2026

# భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

భారత ఆర్థిక వ్యవస్థ మరోసారి బలమైన వృద్ధిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విడుదలైన ప్రొవిజనల్ అంచనాల ప్రకారం దేశ స్థూల దేశీయోత్పత్తి 7.7 శాతం వృద్ధి చెందింది. నామినల్ జీడీపీ 8.9 శాతం పెరిగింది. తయారీ, సేవలు, వాణిజ్య రంగాల అద్భుత ప్రదర్శనతో ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించగా, వ్యవసాయం, మత్స్య రంగాలు కూడా కీలక పాత్ర పోషించాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ, భారత్ మరోసారి తన ఆర్థిక శక్తిని చాటుకుంది. గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రొవిజనల్ అంచనాల ప్రకారం దేశ స్థూల దేశీయోత్పత్తి 7.7 శాతం వృద్ధి నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన 7.1 శాతం వృద్ధితో పోలిస్తే ఇది మరింత మెరుగైన ఫలితం. ముఖ్యంగా తయారీ, సేవలు, వాణిజ్య రంగాల అద్భుత ప్రదర్శన దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించగా, వ్యవసాయం, మత్స్య రంగాలు కూడా కీలక పాత్ర పోషించాయి. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు మందగమన ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో భారత్ 7.7 శాతం వృద్ధిని నమోదు చేయడం దేశ ఆర్థిక పునాదులు ఎంత బలంగా ఉన్నాయో చూపిస్తోంది. దేశీయ వినియోగం పెరగడం, పెట్టుబడులు విస్తరించడం, పారిశ్రామిక ఉత్పత్తి పెరగడం వంటి అంశాలు ఈ వృద్ధికి దోహదపడ్డాయి. జీడీపీ అంటే ఒక దేశంలో ఒక ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి అయిన అన్ని వస్తువులు, సేవల మొత్తం విలువ. ఒక దేశ ఆర్థిక ఆరోగ్యాన్ని కొలిచే ప్రధాన ప్రమాణంగా జీడీపీను పరిగణిస్తారు పెరగడం అంటే ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడం, ఉద్యోగాలు పెరగడం, ఆదాయాలు మెరుగుపడటం వంటి సంకేతాలను ఇస్తుంది. ప్రొవిజనల్ అంచనాల ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రియల్ స్థిర ధరల వద్ద రూ.323.12 లక్షల కోట్లకు చేరుకుంది. 2024-25లో ఇది రూ.299.89 లక్షల కోట్లుగా ఉంది. మరోవైపు నామినల్ (ప్రస్తుత ధరల వద్ద) రూ.346.36 లక్షల కోట్లకు చేరుకుని 8.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది కేవలం సంఖ్యల పెరుగుదల మాత్రమే కాదు. దేశంలో ఉత్పత్తి, వినియోగం, పెట్టుబడులు, సేవల రంగ కార్యకలాపాలు మరింత విస్తరించాయని సూచించే సంకేతం. దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించడంలో సేవల రంగం మరోసారి ప్రధాన పాత్ర పోషించింది. బ్యాంకింగ్, బీమా, రియల్ ఎస్టేట్, ఐటీ, కమ్యూనికేషన్, రవాణా, హోటళ్లు, వాణిజ్య రంగాల్లో నమోదైన వృద్ధి ఆర్థిక వ్యవస్థకు బలాన్ని ఇచ్చింది. సేవల రంగం 9.3 శాతం వృద్ధిని నమోదు చేయడం ద్వారా జీడీపీ పెరుగుదలలో అత్యధిక వాటా అందించింది. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ కూడా దీనికి తోడ్పడింది. 'మేక్ ఇన్ ఇండియా', ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి చర్యల ప్రభావంతో తయారీ రంగం బలంగా ముందుకు సాగుతోంది. తయారీ, వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్ వంటి రంగాలు రెండంకెల వృద్ధి నమోదు చేయడం దేశ పారిశ్రామిక సామర్థ్యం పెరుగుతున్నదనే సంకేతం. పారిశ్రామిక, సేవల రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగ వృద్ధి తక్కువగా ఉన్నప్పటికీ, 3.2 శాతం వృద్ధితో ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని అందించింది. ముఖ్యంగా వ్యవసాయం, మత్స్య రంగాలు ప్రాథమిక రంగ వృద్ధికి కారణమయ్యాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడటం దేశీయ వినియోగాన్ని పెంచడంలో కూడా సహకరించింది. ఆర్థిక నిపుణులు ఎక్కువగా గమనించే సూచికల్లో ఒకటి. ఇది దేశంలో కొత్త ఫ్యాక్టరీలు, యంత్రాలు, మౌలిక వసతుల నిర్మాణం వంటి పెట్టుబడులను సూచిస్తుంది. 2025-26లో ఉఈఅఈ 7.5 శాతానికి పైగా వృద్ధి నమోదు చేయడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని సూచిస్తోంది. ఇదే భవిష్యత్తులో ఉద్యోగాల సృష్టికి, ఆర్థిక విస్తరణకు బాటలు వేస్తుంది. 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి మూడు నెలలు (జనవరి-మార్చి) కూడా దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని నిరూపించాయి. అమెరికా, యూరప్, చైనా వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు వృద్ధి మందగమనాన్ని ఎదుర్కొంటున్న సమయంలో భారత్ 7.7 శాతం ఉఆఖ వృద్ధిని నమోదు చేయడం విశేషం. ప్రపంచ పెట్టుబడిదారులకు, అంతర్జాతీయ సంస్థలకు ఇది సానుకూల సంకేతంగా మారింది. ఆర్థిక వ్యవస్థలో సేవలు, తయారీ, పెట్టుబడులు, వినియోగం వంటి కీలక రంగాలు ఒకేసారి బలపడటం భారత వృద్ధికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రాబోయే సంవత్సరాల్లో కూడా ఇదే ఊపు కొనసాగితే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే లక్ష్యానికి మరింత చేరువ కానుంది. రాబోయే ఆర్థిక సంవత్సరంలో వివిధ త్రైమాసికాల వారీగా జీడీపీ వృద్ధి రేటు హెచ్చుతగ్గులతో సాగనుందని ఆర్‌బీఐ నివేదిక స్పష్టం చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.6 శాతంగా నమోదవుతుందని అంచనా వేయగా, అది రెండూ త్రైమాసికం నాటికి స్వల్పంగా తగ్గి 6.3 శాతానికి పరిమితం కానుంది. అయితే ఆ తర్వాత నుంచి ఆర్థిక వ్యవస్థ మళ్లీ పుంజుకుని మూడో త్రైమాసికంలో 6.5 శాతానికి, ఇక ఆఖరిదైన నాలుగో త్రైమాసికంలో అత్యధికంగా 6.8 శాతానికి చేరుకుంటుందని ఆర్‌బీఐ లెక్కగట్టింది. మరోవైపు దేశంలో ఆహార ఉత్పత్తుల ధరలు , వాటి లభ్యతపై ప్రస్తుతం అనిశ్చితి కొనసాగుతోందని ఆర్‌బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నైరుతి రుతుపవనాల అంచనాలు, అలాగే 'ఎల్ నినో' ప్రభావం వల్ల వ్యవసాయ రంగానికి ఇబ్బందులు ఎదురై, ఆహార రంగంపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని గవర్నర్ వివరించారు. దేశంలో ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల) మరింత పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సమీక్షా కమిటీ అభిప్రాయపడింది. అయినప్పటికీ, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, అంతర్జాతీయ , దేశీయ మార్కెట్లపై మరింత స్పష్టత వచ్చే వరకు వేచి చూడడమే ఉత్తమమని ద్రవ్య విధాన కమిటీ భావించినట్లు గవర్నర్ స్పష్టం చేశారు.

### ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ

# భాగస్వాములు కావాలి

### – జిల్లా అటవీ రేంజ్ అధికారి టి.సతీష్ కుమార్



పెద్దపల్లి,జూన్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు,క్లీనింగ్ ప్రోగ్రామ్,వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జిల్లా అటవీ రేంజ్ అధికారి టి.సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అంతర్గం మండలం, కుందన్‌పల్లి గ్రామంలోని అర్బన్ ఫారెస్ట్ పార్కులో గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్వహణలో భాగంగా క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే,మంథని రేంజ్ కార్యాలయ ప్రాంగణంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించి,కార్యాలయ రికార్డులను పద్ధతిగా అమర్చారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు అడవుల వల్ల కలిగే ప్రయోజనాలు,పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవుల కీలక పాత్ర,వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో అటవీ సంపద ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి,ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రకృతి పట్ల బాధ్యతగా ఉండాలని,పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారులు, తిరుపతి, కొమురయ్య, నరేష్,మంథని అటవీ శాఖ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### - కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీశ్



పెద్దపల్లి,జూన్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక 12వ వార్డులో వార్డు సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 12వ వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీశ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని,ఇండ్ల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు ఇండ్లలో వచ్చే చెత్తను మురికి కాలువల్లో వేయకుండా,తడి చెత్త-పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని కోరారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని,వార్డులో ఎక్కడైనా ప్రమాదకరమైన ఎలక్ట్రికల్ ఇనుప స్తంభాలు ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పలు ఆర్థిక సహాయ పథకాల గురించి వివరిస్తూ..నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కింద ఇంటి యజమాని సహజంగా కానీ, ప్రమాదవశాత్తు కానీ చనిపోయినట్లయితే ఆ కుటుంబానికి ప్రభుత్వం తరఫున 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,ఇందుకు డెత్ సర్టిఫికెట్, రేషన్ కార్డ్,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్,బ్యాంక్ పాస్ బుక్ సమర్పించాలన్నారు. ఒకవేళ తీవ్రమైన వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణిస్తే రాష్ట్ర ప్రభుత్వం తరఫున 4 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని, ఈ పరిహారం కోసం ఎఫ్.ఐ.ఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్ట్,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్,బ్యాంక్ పాస్ బుక్ పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ జగదీశ్‌తో పాటు 29వ వార్డు కౌన్సిలర్ రజిని,ఏఈ శ్రీనివాస్,సీహెచ్ఓ మమత,ఆర్ఐ శ్రీనివాస్,వార్డు ఆఫీసర్ శ్రీనివాస్,సాగర్,సుధీర్,ఆర్‌పీలు వసంత,రమాదేవి,ఆశా వర్కర్లు మమత,పద్మ,ఏఎన్ఎం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తూ మహిళ అరెస్ట్

### -రూ.2 లక్షల విలువైన మత్తుపదార్థం స్వాధీనం - పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ

పెద్దపల్లి,జూన్ 08:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయి తరలిస్తున్న ఓ మహిళను చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసులు ఆమె వద్ద నుంచి సుమారు రెండు లక్షల రూపాయల విలువైన 4.05 కిలోల ఎండు గంజాయిని,ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ జి.కృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ కృష్ణ వెల్లడించిన కథనం ప్రకారం..మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా రైత్వరి కాలరికి చెందిన ఆరే భాగ్యవతి అలియాస్ భాగ్య (41) బ్యూటీ పార్లర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది. ఆమె భర్త శ్రీనివాస్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తుండగా,వారికి 19 సంవత్సరాల కొడుకు,17 సంవత్సరాల కుమార్తె ఉన్నారు. అయితే,గత కొన్ని సంవత్సరాలుగా భర్త ఆమెకు దూరంగా గోదావరిఖనిలోని గంగనగర్‌లో తన తల్లి వద్ద నివసిస్తున్నాడు. ఈ క్రమంలో సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో భాగ్యవతి గత ఆరు నెలలుగా గంజాయి స్మగ్లింగ్‌ను ఎంచుకుంది. నాగపూర్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి,గోదావరిఖని మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటోంది. ఇందులో భాగంగానే ఈ నెల 6న నాగపూర్ రైల్వే స్టేషన్‌లో ఫోన్ ద్వారా పరిచయమైన ఒక గుర్తు తెలియని



వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసిన భాగ్యవతి,ఎవరికీ అనుమానం రాకుండా దాన్ని ఒక బ్యాగులో పెట్టుకుని జూన్7న రైలు మార్గంలో పెద్దపల్లి స్టేషన్‌కు చేరుకుంది. రైల్వే స్టేషన్ సమీపం గుండా నడుచుకుంటూ వెళ్తుండగా,అక్కడ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి ఆమె భయంతో పరుగులు తీసింది. ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు చాకచక్యంగా వెంబడించి పట్టుకుని,బ్యాగును తనిఖీ చేయగా 4.05 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. కాగా,నిందితురాలికి గంజాయి విక్రయించిన గుర్తుతెలియని వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని,అతని కోసం గాలిస్తున్నామని ఏసీపీ తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి నిందితురాలిని పట్టుకున్న ఎస్‌ఐలు జె.లక్ష్మణ్ రావు,జె.నరేష్,ఏఎస్ఐ ఆంజనేయ రావు,పోలీస్ కానిస్టేబుల్ కె.సతీష్,మహిళా కానిస్టేబుల్ శ్రీలతలను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించి,రివార్డులను అందజేశారు.

# జగ్గాసాగర్‌లో ఘనంగా 'ప్రజాపాలన' గ్రామసభ

### - యువత సన్మార్గంలో నడవాలి: ఎస్ఐ కిరణ్ కుమార్

మెట్‌పల్లి రూరల్,జూన్ 8: (ప్రజా కలం):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్‌పల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్, ఎంపీఓ ప్రదీప్ కుమార్ తదితర అధికారులు హాజరై ప్రజలకు పలు కీలక అవగాహనలు కల్పించారు. గ్రామసభలో మెట్‌పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత దేశానికి భవిష్యత్తు అని, అటువంటి యువశక్తి తప్పుదోవ పట్టవద్దని పిలుపునిచ్చారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి వంటి ప్రాణాంతక వ్యసనాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలంతా సహకరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఎంపీఓ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ. గ్రామాల్లో పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఇంటా తడి, పొడి చెత్తతో పాటు మిగిలిన వ్యర్థాలను నాలుగు విభాగాలుగా వేరు చేసి



పంచాయతీ సిబ్బందికి అందించాలని, తద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తపడాలని కోరారు. పెద్ద సంఖ్యలో హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ గ్రామసభలో వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ పరిధిలోని అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ సంధ్య, ఆర్.ఐ సంధ్యారాణి, ఇరిగేషన్ ఏ.ఈ అనురాగ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ, ఐ.కే.పీ సురేష్, ఏఎన్ఎమ్ లావణ్య, పంచాయతీ సెక్రటరీ మమత. ఉపసర్పంచ్ చిన్నయ్య, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈత వనం దగ్ధం..

### పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజాకలం)

కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మునిసిపల్ అనుబంధ గ్రామమైన రేగుంటలో 15వ వార్డు లోప్రమాదవశాత్తు ఈతవనం కాలిపోగా సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు. ఈతవనం కాలిపోవడం బాధాకరమని గీతా కార్మిక సోదరుల ఉపాధికి ఇది విఘాతం అని అన్నారు బాధితులను ఆదుకోవాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు వెంట మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి వైస్ చైర్మన్ నవీన్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవా దళ్ అధ్యక్షుడు నాయిని సురేశ్, స్థానిక గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సక్సెస్ చేయాలి

### మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజాకలం)

ఈ నెల 20 న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రో లోక్ అదాలత్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కక్షిదారులు పరస్పరం రాజీ పడటంలో న్యాయవాదులు, పోలీసులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

మీడియాషన్ కో ఆర్డినేటర్లు కూడా కాక్షిదారులని కౌన్సిలింగ్ ద్వారా రాజీ పడేట్టు కృషి చేయాలని పేర్కొన్నారు. శ్రీరామ్ చిట్స్, కెనరా బ్యాంకు మేనేజర్లు కూడా వారి ఖాతాదారులపై కేసులు విరమించుకోవడానికి చర్చల ద్వారా ప్రయత్నించాలని సూచించారు. ఈ సమావేశంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సీఐ సురేష్, ఎస్సైలు కిరణ్ కుమార్, నవీన్, అశోక్, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, తునికి వేణు గోపాల్, బక్కూరి రమేశ్, పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, పోలకొండ దయాకర్ వర్మ జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, మగ్గిడి నర్సయ్య, గురిజెల గోపి, రాజశేఖర్, కోల అశోక్, తుల రాజేందర్ ఉన్నారు.

# వనప్రేమికుడు.. జన సైనికుడు..

### కోనరావుపేటలో మొక్కలు నాటిన ఉప-సర్పంచ్ జక్కని పరందాములు

మెట్‌పల్లి రూరల్,జూన్ 8:(ప్రజా కలం):

సమాజ సేవలో, గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ నిరంతరం ప్రజల మన్ననలు పొందుతున్న మెట్‌పల్లి మండలం, కోనరావుపేట గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు, వనప్రేమికుడు, జన సైనికుడు జక్కని పరందాములు మరోమారు తన ఉదారతను చాటుకున్నారు. ఈరోజు కోనరావుపేట గ్రామంలో ఆయన స్వహస్తాలతో పలు రకాల చెట్ల మొక్కలను నాటి, పర్యావరణ పరిరక్షణపై తనకున్న మక్కువను చాటుకుంటూ అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారు. హ్యాట్రిక్



వార్డు మెంబర్ నుండి ఉప-సర్పంచ్ వరకు జక్కని పరందాములు గత ఎన్నో ఏళ్లుగా కోనరావుపేట గ్రామ వార్డు మెంబర్‌గా సేవలందిస్తున్నారు. ఆయన చేసిన నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించిన ప్రజలు, ఆయనకు వరుసగా విజయాలను అందించి హ్యాట్రిక్ వార్డు మెంబర్ గా బిరుదును కట్టబెట్టారు. ప్రజాసేవలో ఆయన చూపిస్తున్న నిబద్ధతకు, గ్రామ పురోగతికి ప్రజలు పట్టం కడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఉప-సర్పంచ్ గా ఎన్నుకోవడం విశేషం. గ్రామస్తుల హర్షం

పదవులు మారినా ప్రజాసేవలో తన శైలి మారలేదని పరందాములు నిరూపిస్తున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఆయన తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ పట్ల కోనరావుపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులతో పాటు పర్యావరణాన్ని రక్షించడంలో పరందాములు ముందుండటం మాకెంతో గర్వకారణం. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి అని గ్రామస్తులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# గుమ్ముల అశోక్‌ను పరామర్శించిన టీయూడబ్ల్యూజే నాయకులు



నిర్మల్, జూన్ 8:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్ముల అశోక్ ఇటీవల జరిగిన వాహన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్‌లు అశోక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని తిరిగి విధుల్లోకి రావాలని ఆకాంక్షించారు. గుమ్ముల అశోక్‌కు సంఘం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సట్ల హన్మాండ్లు, సభ్యులు బోజారెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

## - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్, జూన్ 8(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి : హెచ్ఎం జి.మహేష్



గద్వాల ప్రతినిధి జూన్ 7 (ప్రజా కలం న్యూస్)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని హెచ్ఎం జి.మహేష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో సోమవారం జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం జి.మహేష్ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి ప్రతిభ కలిగిన,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత పాఠ పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం, యూనిఫామ్ ప్రభుత్వం అందిస్తోందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు మహేష్ కోరారు. వీరు వెంట ఉపాధ్యాయులు కే. విజయభాస్కర్, జి. కృష్ణయ్య, జి.ప్రతాప్ రెడ్డి, ఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పడిదల ప్రసాద్

సూర్యాపేట,జూన్ 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) హైదరాబాద్ లో హ్యూమన్ అండ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. సూర్యాపేట జిల్లా మూడో వార్డుకు చెందిన పడిదల ప్రసాద్ ను ఈ సంస్థకు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించారు. ఈ సందర్భంగా పడిదల ప్రసాద్ మాట్లాడుతూ తన నియామకానికి పూర్తి స్థాయిలో సహకరించిన కౌన్సిల్ చైర్మన్ చాగంటి నరేష్ కి,అలాగే రాష్ట్ర కమిటీ



సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,తనకు అప్పగించిన ఈ నూతన బాధ్యతను ఒక కర్తవ్యంగా భావించి నిస్వార్థంగా సేవలందిస్తానని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో ప్రజలకు ఏ రకమైన సమస్య వచ్చినా,అన్యాయం జరిగినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి పూర్తి న్యాయం జరిగే వరకు కౌన్సిల్ తరపున అలుపెరగని పోరాటం చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి**

**నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం బిల్లులు విడుదల**

**రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**

**కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

పాలేరు జూన్ 08( ప్రజా కలం న్యూస్ )

ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజుపేట గ్రామంలో మంజూరైన గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహ ప్రవేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి



పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు. అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలు

**విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన కార్యాలయం ఉపయోగపడుతుంది**

**కూసుమంచి మండల కేంద్రంలో ఈఆర్‌వో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి.**



పాలేరు జూన్ 08(ప్రజా కలం న్యూస్ )

ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

నూతనంగా నిర్మించిన ఈఆర్‌వో కార్యాలయం ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, విద్యుత్‌కు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురు నాయకులను పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్



పాలేరు జూన్ 08( ప్రజా కలం న్యూస్ )

ఎదులాపురం మున్సిపాలిటీ నాయుడుపేట గ్రామం 3వ వార్డు సీపీఐ నాయకులు పసుపులేటి. లక్మయ్య, ఇటివల అనారోగ్యం గురై కోలుకుంటున్న నేపథ్యంలో వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల గుడిమల్ల చేపల చెరువులో చేపలు పడుతుండగా చేప ఎగిరివచ్చి కంటికి తగలడంతో కన్ను పోగొట్టుకున్న మత్యకారుడు పడిగేల. నరసయ్య ను పరామర్శించి తగిన విధంగా సహాయం చేస్తామని తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన 23వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న నమస్తే తెలంగాణ రిపోర్టర్ లక్మన్ ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బి. ఆర్. యస్ పార్టీ మాజీ కార్యదర్శి బాణోత్. రెడ్యా నాయక్ . శీలం.రవి కుమార్, నాసబోయిన.కనకయ్య, మానుకొండ. శ్రీను, కీర్తి. వెంకన్న, కోకిల. రామారావు, కొట్టే. నాగభూషణం, గుడిసె.సైదులు, గుడెల్లీ. అభి తదితరులు పాల్గొన్నారు..

# ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలుపై అవగాహన కార్యక్రమం.




నిర్మల్ జూన్ 08 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో 'ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026' కచ్చితంగా అమలు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి, పంచాయతీ రాజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ప్రతి ఒక్కరూ అమలు చేయాలని వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తానూర్ లో ప్రగతి ప్రణాళిక గ్రామసభ



తానూర్,జూన్ 8(ప్రజా కలం): తానూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ సుగంధ మాధవరావు పటేల్, కార్యదర్శి షఫీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సభలో ఎంపిడీఓ శ్రీధర్, ఎస్సై జుబేర్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు, ఆయా శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న పథకాల అంశాలను సభలో చదివి వినిపించి, వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఫారూఖ్, మాజీ సర్పంచ్ రాములు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి

**గ్రామాలలో చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అపోహలను వీడి ప్రజలు సహకరించాలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. సంపూర్ణ లక్ష్యం**

**కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

పాలేరు జూన్ 08( ప్రజా కలం న్యూస్)

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలనీ, వర్షాకాలంలో ప్రభలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత ను కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.

సోమవారం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి నానో యూరియాను ప్రోత్సహించాలని, పరిసరాల పరిశుభ్రత, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, వన మహోత్సవం, జల సంరక్షణ, ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితర అంశాలపై చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, గ్రామస్థులకు ఎస్.ఐ.ఆర్ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, బీ.ఎల్.వో లు కొత్త ఓటర్ల ను నమోదు చేస్తారని, గతంలో గ్రామాల్లో నివాసం ఉండి, ఇప్పుడు వేరే ఊర్లకు వెళ్లిన వారు,మరణించిన ఓటర్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ నెల 25 నుంచి ఇండ్ల వద్దకు బి.ఎల్.వో లు వచ్చి ఫారాలు ఇస్తారని, వాటిలో మన పూర్తి వివరాలను రాసి, సరైన ధృవ పత్రాలు ప్రభుత్వం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని జతచేసి సమర్పించాలని సూచించారు. బీ ఎల్ వోలకు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

ఈ.ఆర్.వో స్థాయిలో కొత్త ఓటరు జాబితాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రచురిస్తారని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు. 2002 లో ఉన్న మన ఓటరు సంఖ్య ను అనుసంధానం చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ కొనసాగుతుందని, పెండింగ్ లో ఉన్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ కూడా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా ఇంతవరకు తడి,పొడి చెత్త నిర్వహణతో పాటు శానిటరీ, మెడికల్ వెస్ట్ చెత్తతో సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. చెత్త సేకరణ విషయంలో గ్రామ సర్పంచి, కార్యదర్శి ప్రజలకు పూర్తి స్థాయిలో



అవగాహన కల్పించాలన్నారు. ఇండ్లలో పోగయ్యే చెత్తను నిల్వ చేసేలా గ్రామస్థులకు తెలియజేయాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకం లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, ప్రతీ రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని, సీజనల్ వ్యాధులు, జ్వరాలు, డెంగీ, మలేరియా ప్రభల కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తు తరాల కోసం మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపథ్యంలో బోర్‌వెల్ సౌకర్యం కలిగిన రైతులు షార్ట్ డ్యూరేషన్ వరి సాగు చేపట్టవచ్చని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు...విద్యా సామగ్రి పంపిణీ

- ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది - ఎంఈఓ జి సురేష్



గద్వాల ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం న్యూస్) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని MRC (సమావేశాల కార్యాలయం) ప్రాంగణంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ జి.సురేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక రకాల వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందిస్తోందని గుర్తుచేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని వివరించారు. తల్లిదండ్రులందరూ ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్లకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' ఎం ఆర్ సి సిబంది విజయ్, వెంకటేష్ ,పరమన్న, పద్మ, నర్సమ్మ, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సుకు సహకరించడం గర్వకారణం

- విశ్రాంత ఉపాధ్యాయుడిని ప్రశంసించిన జిల్లా కలెక్టర్



గద్వాల ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం న్యూస్) నిస్వార్థంగా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే విశ్రాంత ఉపాధ్యాయుడు కాంతారెడ్డి లాంటి వ్యక్తులు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం కోయిలదిన్నె గ్రామానికి చెందిన రైతు, విశ్రాంత ఉపాధ్యాయుడు గోరంట్ల కాంతారెడ్డి సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు పీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 లక్షల విలువైన డీడీ ను అందజేశారు. ఈయన గతంలోనూ సీఎం, పీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు పలు ప్రభుత్వ సంస్థలకు తన సహకారాన్ని అందించారు. కాంతారెడ్డి తన ఉపాధ్యాయ పదవి విరమణ అనంతరం కూడా ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా జమ్మిచేడు, ఇర్కిచేడ్, కొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో గణితమును బోధించడం జరిగింది. ప్రస్తుతం వ్యవసాయం చేస్తూనే ఎర్రవల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు సబ్జెక్టును బోధిస్తున్నారు. కాంతారెడ్డి లాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని, ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలుస్తారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## పాలకుల కుటిల బుద్ధికి...

# ద్వంద వైఖరికి నిదర్శనం

- ఈ అక్రమ అరెస్టులను ఖండించండి

- పి.డి.ఎస్. యు గంజిపేట రాజు - బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు



గద్వాల ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం న్యూస్) ప్రభుత్వ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంతోనే పేదింటి నెట్ విద్యార్థిని ఇందు ప్రాణాలు పోయాయని ఆరోపిస్తూ ఆదివారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న రోడ్డుపై కుటుంబ సభ్యులు రోడ్డు పైన నిరసన వ్యక్తం చేస్తుంటే వారికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో బాధ్యత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు" అంటూ మృతురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో నిరసనగా దిగడంతో పోలీసులు రంగంలోకి ప్రవేశించి



ఆందోళనకారులను బలవంతంగా రోడ్డుపై నుంచి ఈడ్చుకెళ్లి వాహనాల్లోకి ఎక్కించి అక్రమంగా అరెస్టు చేసి ధరూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.జోగులాంబ గద్వాల జిల్లా ఆసుపత్రిలో ఆపరేషన్ వికటించి విద్యార్థిని మృతిచెందిన విషాదకర ఘటన చోటు చేసుకుంది.మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు,బంధువులు,గ్రామస్థులు శనివారం రాత్రి ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఇందు(17) కడు పునొప్పితో బాధపడుతుండటంతో జిల్లా ఆసుపత్రికి శుక్రవారం రాత్రి తీసుకు వచ్చారు.పరీక్షల అనంతరం వైద్యులు అపెండిసైటిస్ అని నిర్ధారించి శనివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కోసం గదిలోకి తీసుకుని వెళ్లారు.సాయంత్రం వరకు ఆపరేషన్ కు సంబంధించిన సమాచారం ఇవ్వలేదు.దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో బాలిక ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయగా తొలుత సీరియస్ గా ఉందని చెప్పి,సాయంత్రం 6.30 ప్రాంతంలో మృతి చెందిందని తెలపడం వెనుక హాస్పిటల్ వైద్యులు కుట్ర దాగుందిన్నారు.

## ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన

# సమస్యను పరిష్కరిస్తాం

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పాలేరు నియోజక వర్గంలో 14 క్లస్టర్లలో విజయవంతంగా ప్రజా దర్బార్ నిర్వహణ
- రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

పాలేరు జూన్08( ప్రజా కలం న్యూస్ )

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలోభాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 క్లస్టర్లను ఏర్పాటు చేసి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 13 క్లస్టర్లలో విజయవంతంగా కార్యక్రమాలు పూర్తయ్యాయని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15 డివిజన్లకు సంబంధించి చివరి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ఈరోజు మాత్రమే సుమారు 3,500 దరఖాస్తులకు పైగా రానున్నట్లు తెలిపారు. చివరి దరఖాస్తు స్వీకరించే వరకు తాను స్వయంగా ఇక్కడే ఉండి ప్రజల వినతులు స్వీకరిస్తానని తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు ఇప్పటి వరకు 66 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రతి సోమవారం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. అనంతరం మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇళ్ల మంజూరు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు 21,536 దరఖాస్తులు అందాయని, అందులో అత్యధికంగా 9,731




దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయని తెలిపారు. పెన్షన్ల కోసం సుమారు 4,700 దరఖాస్తులు, భూ సమస్యలకు 4 వేల దరఖాస్తులు, గృహజ్యోతి పథకం కోసం 900 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరగడం వల్లే పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. కొద్ది రోజుల్లో ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజుల్లో పాలేరు నియోజక వర్గ పరిధిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో నేడు ప్రజా దర్బార్ లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 5 వేల మంది వరకు ప్రజలు దరఖాస్తు సమర్పించేందుకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో నిర్వహించిన 13 ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో వచ్చిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు నాగమణి, రోజా మాట్లాడుతూ,గతంలో సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో తమ కుటుంబాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందడం వల్ల తమపై ఆర్థిక భారం తగ్గిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మెన్ నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

- రూ.97 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనం ప్రారంభం
- రఘునాథపాలెం మండలం వి.వి.పాలెంలో పర్యటించిన మంత్రి తుమ్మల.

ఖమ్మం జూన్ 08(ప్రజా కలం న్యూస్ )

భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ



హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు.

అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ, మండల ఉపకేంద్ర స్థాయి లో పశు వైద్యశాల భవనం వి.వి.పాలెంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు.

జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాలల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సఖి కేంద్రంలో విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

-సిబ్బంది నిబద్ధతతో పని చేయకుంటే కఠిన చర్యలు. -సఖి కేంద్రం సేవలపై పెద్ద ఎత్తున ప్రచారం అవసరం- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

గద్వాల ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం న్యూస్)


సఖి కేంద్రంలో పనిచేసే సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించాలని, నిబద్ధతతో పనిచేయకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా సఖి కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీ, స్టోర్, సర్వైవర్, కిచెన్, తదిత ర విభాగాలను తిరిగి పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు ఇతర రికార్డు లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రంలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్న ప్పటికీ ఇటీవల సంరక్షించబడ్డ ఓ మహిళ అదృశ్యం కావడం ఏమి టని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయక పోతే లాభమేమిటని ప్రశ్నించారు. గత రెండేళ్లలో కేంద్రంకు వచ్చిన కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. హింసకు గురై, ఇతర సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఇతరాత్ర సమస్యలతో వేదనకు గురైన బాలికలను సంరక్షించేందుకు, కౌన్సిలింగ్ నిర్వహించేందు కు ఉద్దేశించిన సఖి కేంద్రంలో ఎంతో బాధ్యతాయుతంగా పనిచేయా ల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవ హరించడం ఏమిటని మండిప డ్డారు. పోలీసు శాఖ నుంచి రిఫర్ చేసిన కేసులే ఇక్కడికి ఎక్కువగా వస్తున్నాయని, సఖి తరపున సంరక్షించబడుతున్న కేసులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవ లపై నిర్వహించే అవగాహన కార్యక్ర మాలకు చాలా తక్కువ మంది హాజరయ్యారని, పెద్ద ఎత్తున, ఎక్కువ మందికి అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల్లో సఖి సిబ్బంది తమ పనితీరును మెరుగుప రుచుకోకుంటే నిర్లక్ష్యంగా ఉండే వారిని ఉ ద్యోగంలో నుంచి తొలగించి, అర్హులైన ఇతరులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సఖి కేంద్రం పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అక్కడ పొదలు, ఇతర వ్యర్థాలు ఉండడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత



మహిళలకు రక్షణ, ఆశ్రయం కల్పించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రాన్ని చిత్తశుద్ధితో నిర్వహిం చాలని, అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చ రించారు.

# అంధకారంలో 24 వ వార్డు

## రాత్రిళ్ళు వెలుగని వీధిలైట్లు



గద్వాల ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం న్యూస్)

జోగులాంబ గద్వాల పట్టణంలోని 24వ వార్డులో చిన్న ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో రాత్రి 8:30 గంటలు దాటినా వీధిలైట్లు వెలగకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా కొన్ని విద్యుత్ స్తంభాలకు బల్బులు కూడా లేకపోవడంతో ఆ ప్రాంతం పూర్తిగా చీకటిలో మగ్గుతోంది. దీంతో రాత్రి వేళల్లో పాదచారులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాకపోకలు సాగించడంలో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే వీధిలైట్లను మరమ్మతు చేసి, బల్బులు లేని స్తంభాలకు కొత్త బల్బులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే వార్డులో ఉన్న చిన్న, చిన్న మౌలిక సమస్యలను సైతం గుర్తించి పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జగ్గాసాగర్‌లో ఘనంగా 'ప్రజాపాలన' గ్రామసభ

## యువత సన్మార్గంలో నడవాలి: ఎస్ఐ కిరణ్ కుమార్



మెట్‌పల్లి రూరల్,జూన్ 8: (ప్రజా కలం):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్‌పల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్, ఎంపీఓ ప్రదీప్ కుమార్ తదితర అధికారులు హాజరై ప్రజలకు పలు కీలక అవగాహనలు కల్పించారు.

గ్రామసభలో మెట్‌పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత దేశానికి భవిష్యత్తు అని, అటువంటి యువశక్తి తప్పుదోవ పట్టవద్దని పిలుపునిచ్చారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి వంటి ప్రాణాంతక వ్యసనాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలంతా సహకరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఎంపీఓ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ. గ్రామాల్లో పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఇంటా తడి, పొడి చెత్తతో పాటు మిగిలిన వ్యర్థాలను నాలుగు విభాగాలుగా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని, తద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తపడాలని కోరారు. పెద్ద సంఖ్యలో హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

ఈ గ్రామసభలో వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ పరిధిలోని అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ సంధ్య, ఆర్.ఐ సంధ్యారాణి, ఇరిగేషన్ ఏ.ఈ అనురాగ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ, ఐ.కే.పీ సురేష్, ఏఎన్ఎమ్ లావణ్య, పంచాయతీ సెక్రటరీ మమత. ఉపసర్పంచ్ చిన్నయ్య, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొమ్మిది వార్డుల్లో గ్రామసభలు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం 1,14,15,23,24, వార్డులకు సంబంధించిన వార్డు సభను గంగాపుత్ర సంఘంలో, 19, 21, 22,26, వార్డు సభలు గోల్ హనుమాన్ వద్ద నిర్వహించారు. ఈ వార్డు సభలలో ప్రభుత్వం చేపడుతున్న పథకాలను, మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీ చేపట్టే పనుల గురించి పారిశుద్ధ్య పనులు మురికి కాలువల పూడికతీత, శుభ్రపరచడం, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటర్ నమోదు కార్యక్రమం, త్రాగునీటి సరఫరా, వర్షాకాలంలో తీసుకొనవలసిన ముందు జాగ్రత్త చర్యలు, మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ పైన ప్రజల అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీ ఓంకార్ నవీన్ మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఖాజా అజీముద్దీన్, డి.ఇ.ఇ నాగేశ్వర్ రావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ సంబంధిత వార్డ్ కౌన్సిలర్లు వార్డ్ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కమిషనర్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం)

కోరుట్ల మున్సిపాలిటీ కమీషనర్ గా నియమితులైన రాఘవేంద్ర సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా కార్యాలయం అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# మహిళ మెడలో బంగారు అపహరణ

## - లేడీ కిలాడిని 24 గంటల్లో కిలాడి లేడీని పట్టుకున్న కోరుట్ల పోలీసులు
## - వివరాలు వెల్లడించిన కోరుట్ల సిఐ లక్ష్మీనారాయణ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజా కలం) మహిళ మెడలో బంగారు ఎత్తుకెళ్లిన కేసులో బాధితురాలు ఫిర్యాదు మేరకు నిందితురాలు కోసం గాలింపు చేపట్టి లేడీ కిలాడిని 24 గంటల్లో పట్టుకున్న కోరుట్ల సిఐ లక్ష్మీ నారాయణ వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం కోరుట్ల బస్టాండ్ లో రాయికల్ వెళ్లడానికి బస్సు గురించి ఎదురు చూస్తున్న కోటే గంగు అనే వల్లంపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలితో పరిచయం పెంచుకొని, మోకాళ్ళ నొప్పులు ఉన్నాయని, తనకు తెలిసిన డాక్టర్ ఉన్నాడని నమ్మించి వృద్ధ మహిళలను ఆటోలో కోరుట్లలోని నంది కామన్ దగ్గరికి తీసుకుని వచ్చి ఒక బిల్డింగ్ చూపించి ఇందులో డాక్టర్ ఉంటాడని నీకు ఎక్స్ ర్ తీయాల్సి ఉ ంటుందని చెప్పి మెడలో వస్తువులు ఉండకూడదని వృద్ధురాలి మెడలోని 25 గ్రాముల బంగారు గొలుసును తీసుకొని ఆమెను ఒకచోట కూర్చోబెట్టి కూరగాయలు కొనుక్కొని వస్తానని నమ్మించి బంగారు గొలుసు తోటి కూడా ఇచ్చిన మహిళ తిరిగి రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన భాదితురాలు అదే రోజు రాత్రి కోరుట్ల ఎస్ఐ ఎం చిరంజీవిని ఆశ్రయించగా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎస్ఐ వెంటనే తన సిబ్బంది తోటి రంగంలోకి దిగి బస్టాండ్ లో నంది కామన్ ప్రాంతంలో అమర్చిన సీసీ కెమెరాలను పరిశీలించిన ఎస్సై వృద్ధ మహిళ ద్వారా నేరస్తురాలి వివరాలు సేకరించి, కేడి లేడీ ని సోమవారం ఉదయం, కోరుట్ల బస్టాండ్ లో ఆ మహిళను గుర్తించి ఆమెను అదుపులోనికి తీసుకొని విచారించగా, నవిపేటకు చెందిన మహిళ దండ్ల లావణ్య అనే ఈ మహిళ పైన ఇదే రకమైన ప్రవృత్తితో వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయ్యాయన్నారు. అయి ఏడాది పాటు జైలు జీవితం గడిపి బయటకు వచ్చిన తర్వాత మళ్లీ దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని ఈ వృద్ధ మహిళను మోసగించి ఎత్తుకెళ్లిన బంగారాన్ని అదే రోజు సాయంత్రం నిజామాబాద్ కు చెందిన ఆకుల ప్రసాద్ అనే స్వర్ణకారునికి అమ్మగా వచ్చిన రెండు లక్షల 50 వేల రూపాయల నుండి కొంత ఖర్చు చేసుకోగా, మళ్లీ దొంగతనం చేయడానికి కోరుట్ల వచ్చిన ఆ మహిళ వద్ద నుండి రెండు లక్షల మూడువేల రూపాయలు అలాగే దొంగ సొత్తుకొన్న ఆకుల ప్రసాద్ వద్ద నుండి బంగారు గొలుసును స్వాధీనం చేసుకోవడం జరిగింద ని తెలిపారు. కేసులో దొంగ బంగారం కొన్నందుకు గాను ఆకుల ప్రసాద్ అనే బంగారం షాపు యజమాని వద్ద నుండి అట్టి బంగారాన్ని రికవరీ చేసి, అతనిని కూడా కేసులో ఇన్వాల్వ్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఎవరైనా గుర్తుతెలియని మహిళ పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాంటి వారి పైన అనుమానం వచ్చిన వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని తెలిపారు. దొంగ సొత్తుకొని అటు నగదు, బంగారం కోల్పోవలసి వచ్చిన స్వర్ణకారులు ఎవరు కూడా దొంగ సొత్తు కొనుగోలు చేసి నష్టపోవద్దని సిఐ వెల్లడించారు. కాగా కేసు నమోదైన వెంటనే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాములు డిఎస్పీ మెట్పల్లి పర్యవేక్షణలో సీఐ లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఎస్సై ఏం చిరంజీవి సిబ్బంది ఎఎస్ఐ రాజశ్రీ, హెడ్ కానిస్టేబుల్ లింబాద్రి, కానిస్టేబుల్ కిరణ్, రాజ్ కిరణ్, లు లేడీ కిలాడీని పట్టుకోవడంలో విశేష కృషి చేసినందున ఎస్పి అశోక్ కుమార్ అభినందించారు.

# డీఈఓ కార్యాలయంలో ఆర్టీఐ తనిఖీలు

## - ప్రైవేట్ పాఠశాలల రికార్డుల్లో బయటపడుతున్న అనుమానాస్పద అంశాలు!

పెద్దపల్లి,జూన్08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సమాచార హక్కు చట్టం ద్వారా లభించిన హక్కును వినియోగించుకుని సామాజిక కార్యకర్తలు పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన రికార్డుల తనిఖీ జిల్లా విద్యావర్గాల్లో కలకలం రేపుతోంది. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన కీలక రికార్డులను సామాజిక కార్యకర్తలు బూరుగు వంశీకృష్ణ,సార్ల ఉ దయ్,ఎండి.నిజాం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పలు పాఠశాలల అనుమతులు,గుర్తింపులు, నిర్వహణ విధానాలు,నిబంధనల అమలు తదితర రికార్డులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల భవన భద్రతా ధృవపత్రాలు,శానిటేషన్ సర్టిఫికెట్లు,ఫైర్ సేఫ్టీ అనుమతులు,ఉ పాధ్యాయుల అర్హతలు,విద్యార్థుల వాస్తవ నమోదు వివరాలు వంటి అనేక అంశాలలో తీవ్రమైన సందేహాలు,అనుమానాలు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయా మరియు సంబంధిత విద్యాశాఖ అధికారులు వీటిపై క్షేత్రస్థాయిలో సక్రమంగా తనిఖీలు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలపై తాము పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యా రంగంలో ఎలాంటి అక్రమాలు,అవకతవకలు,అధికారుల నిర్లక్ష్యం జరిగినా వాటిని ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకువచ్చి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా రాజీలేని



పోరాటం చేస్తామని సామాజిక కార్యకర్తలు హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల చట్టబద్ధంగా,ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందేనని,విద్యా రంగంలో పారదర్శకత,జవాబుదారీతనం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతను వివరిస్తూ,ప్రతి పౌరునికి ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కును కల్పించే అత్యంత శక్తివంతమైన ఆయుధం ఆర్టీఐ చట్టం. అని సామాజిక కార్యకర్త బూరుగు వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత,జవాబుదారీతనం పెంపొందించేందుకు ఈ చట్టం ఒక ముఖ్యమైన సాధనమని,ప్రజలంతా తమ హక్కులను తెలుసుకొని అవసరమైన సమాచారాన్ని ఆర్టీఐ ద్వారా పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన పెంచుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు బూరుగు వంశీకృష్ణ,సార్ల ఉ దయ్,ఎండి.నిజాం,తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం కు కలెక్టర్ రాహుల్ శర్మ

## - స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య



మల్హర్, జూన్ 08 ప్రజాకలం ప్రతినిధి : మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన కలెక్టర్‌కు రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్, మలహర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య పూలగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ అధికారిక పర్యటనలో గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్చలు జరిగాయి. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడితల కుమారస్వామి, చంద్రగిరి అశోక్, టేకం రవళి, బుచ్చయ్య, మోత్కు సంధ్యారాణి, మహేష్, కొమ్మెర విజయలక్ష్మి, స్వామి, గాదగట్టయ్య, భాస్కర్, అశోక్, గాద రమేష్, జాడి అనసూయ, సమ్మయ్య, జాడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ సభ్యులు, మహిళా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ పథకాలు

## - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 8 (ప్రజాకలం) గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట సంజయ్ వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్‌పల్లి మండలం, మెట్‌పల్లి పట్టణానికి చెందిన లబ్ధిదారులకు రూ.69,08,004 విలువైన 69 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని, ఆడబిడ్డల పెళ్లిళ్ల విషయంలో కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అమలు చేసిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

## - పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్



జగిత్యాల్ ప్రతినిధి జూన్ 8 ( ప్రజాకలం)

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు పీహెచ్‌సీకి నూతన వైద్య అధికారిణిగా డాక్టర్ శ్రీదేవి బాధ్యతలు

జూన్ 08 అయినవోలు :-(ప్రజా కలం ప్రతినిధి)



ఐనవోలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు నూతన వైద్య అధికారిణి గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీదేవిని వైద్య సిబ్బంది ఘనంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ శ్యాంప్రసాద్, శ్రీనివాస్, ప్రసున, శ్రీధర్, నవీన్, మమత, నిర్మలతో పాటు వైద్య సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ శ్రీదేవి నాయకత్వంలో ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని నూతన వైద్య అధికారిణికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే నా ధ్యేయం


## - కొయ్యురు సర్పంచ్ కొండ రాజమ్మ



మల్హర్, జూన్ 08 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని :కొయ్యూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొండ రాజమ్మ అధ్యక్షతన గ్రామసభను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సభకు గ్రామానికి చెందిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రాంతి కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కొయ్యూరు ఎస్ఐ-2 రాజన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామాల్లోని విద్యుత్, తాగునీరు, వ్యవసాయ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. విద్యుత్ లైన్‌మెన్ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ వెంకట రమణ, వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, సీసీ నాగరాజు తమ శాఖల ద్వారా అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి రాజు వార్డు సభ్యులు ఎడ్ల మధు, వేల్పుల సారమ్మ, లకవత్ లక్ష్మి, మందరపు రవళి, పంతకాని శశికుమార్, కుంభం శ్యామల, కూన పోచయ్యలు పాల్గొని తమ వార్డులలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ కార్యదర్శి రాజు సమక్షంలో జరిగిన ఈ సభలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్తే...

# ఫిర్యాదుదారే బాధితురాలు అయ్యింది



IMPORTANT GRIEVANCE CELL
Forwarded to
for taking necessary action as per rules

శ్రీయుత గౌరవనీయులైన వరంగల్ జిల్లా కలెక్టర్ గారికి సమర్పించుకుని వ్రాయునది. తేది. 08-06-2026.

అయ్యా!

నా మనవి ఏమనగా, నేను అనగా తాటికాయల లక్ష్మి, భర్త: కీ.శే. యాకయ్య, వయస్సు: 45 సం||రాలు, కులం: ఎస్.సి. (మాదిగ), వృత్తి: కూలి, నివాసం: ఇల్లంద గ్రామము, వర్ధన్నపేట మండలం, వరంగల్ జిల్లాకు చెందిన నిరుపేద వితంతురాలిని.

నేను, నా భర్త యాకయ్య బ్రతుకు దెరువు కోసం మా ఊరు విడిచి హనుమకొండలో కూలీ పని చేసుకొని జీవించే వారము. ఇప్పుడు ప్రస్తుతం అయితే తేది.19-07-2022 రోజున నా భర్త యాకయ్య రోడ్డు ప్రమాదానికి గురి అయి కొన్ని రోజుల చికిత్స అనంతరం మరణించారు. అయితే నా భర్త బతికి ఉన్న సమయంలో మల్లెపాక ఎలిషా, భర్త: కుమార్ అనే వ్యక్తికి రూ.1,50,000/- (అక్షరాల ఒక లక్ష యాభై వేల రూపాయలు)లు అప్పుగా ఇచ్చినాడు. ఇతనితో పాటు ఇక ఇతర వ్యక్తులకు కూడా డబ్బులు సుమారు రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు)లు అప్పుగా ఇచ్చినాడు. అందుకు సంబంధించిన అప్పు పత్రాలు మరియు ఇన్సూరెన్స్ బాండ్లు ఇల్లంద గ్రామంలోని మా ఇంట్లో ఉన్నవి. నా భర్త ప్రమాదంలో గాయపడి హాస్పటల్లో చికిత్స పొందుతున్న సమయంలో నేను, నా భర్త బాగోగులు చేసుకునేందుకు హాస్పటల్లో ఉన్నాను. ఆ సమయంలో అదునుగా చూసుకొని నా భర్త యొక్క తమ్ముడు మరియు అతని కుమారుడు తాటికాయల అన్వేష్ వీరు నా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి పైన పేర్కొన్న కాగితాలు అన్ని తీసుకున్నారు. నా భర్త అంత్యక్రియలు అనంతరం నేను వెళ్ళి నా ఇంట్లో వెతుగగా ఎలాంటి కాగితాలు లేవు. ఏమయ్యయని పై వ్యక్తులను అడుగగా మా వద్దనే ఉన్నవి అని నీ భర్తకు మేము కొన్ని డబ్బులు ఖర్చు చేసామని అవి ఇస్తేనే మీ కాగితాలు ఇస్తామని బెదిరించినారు. దాంతో నా భర్తకు లెబర్ కార్డు ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ డబ్బులు రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు)లు వారికి ఇచ్చినాను. అయిన నా కాగితాలు నాకు తిరిగి ఇవ్వకుండా, నేను అప్పులు ఇచ్చిన వారి ఇంటికి వెళ్ళి అప్పు పత్రాలు చూపెట్టి వారిని బెదిరించి అప్పు మొత్తాన్ని వసూలు చేసుకున్నారు. ఇట్టి విషయమై నేను వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ యందు తేది.13-10-2025 రోజున ఫిర్యాదు చేసి న్యాయంగా నాకు రావాల్సిన డబ్బులు, అప్పు పత్రాలు నాకు ఇప్పించాలని కోరగా, సదరు పోలీస్ ఎస్.ఐ. సాయిబాబు వారు నా ఫిర్యాదును పట్టించుకోకపోగా నీకు పిల్లలు లేరు, ఇన్ని డబ్బులు నీవు ఏమి చేసుకుంటావని హేళనగా మాట్లాడి, నా ప్రత్యార్థులకు సపోర్టు చేస్తూ మిగితా అప్పు డబ్బులు వారికే ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు. ..2వ పేజీ


IMPORTANT GRIEVANCE CELL
Forwarded to
for taking necessary action as per rules

శ్రీయుత గౌరవనీయులైన వరంగల్ జిల్లా కలెక్టర్ గారికి సమర్పించుకుని వ్రాయునది. తేది. 08-06-2026.

అయ్యా!

నా మనవి ఏమనగా, నేను అనగా తాటికాయల లక్ష్మి, భర్త: కీ.శే. యాకయ్య, వయస్సు: 45 సం||రాలు, కులం: ఎస్.సి. (మాదిగ), వృత్తి: కూలి, నివాసం: ఇల్లంద గ్రామము, వర్ధన్నపేట మండలం, వరంగల్ జిల్లాకు చెందిన నిరుపేద వితంతురాలిని.

నేను, నా భర్త యాకయ్య బ్రతుకు దెరువు కోసం మా ఊరు విడిచి హనుమకొండలో కూలీ పని చేసుకొని జీవించే వారము. ఇప్పుడు ప్రస్తుతం అయితే తేది.19-07-2022 రోజున నా భర్త యాకయ్య రోడ్డు ప్రమాదానికి గురి అయి కొన్ని రోజుల చికిత్స అనంతరం మరణించారు. అయితే నా భర్త బతికి ఉన్న సమయంలో మల్లెపాక ఎలిషా, భర్త: కుమార్ అనే వ్యక్తికి రూ.1,50,000/- (అక్షరాల ఒక లక్ష యాభై వేల రూపాయలు)లు అప్పుగా ఇచ్చినాడు. ఇతనితో పాటు ఇక ఇతర వ్యక్తులకు కూడా డబ్బులు సుమారు రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు)లు అప్పుగా ఇచ్చినాడు. అందుకు సంబంధించిన అప్పు పత్రాలు మరియు ఇన్సూరెన్స్ బాండ్లు ఇల్లంద గ్రామంలోని మా ఇంట్లో ఉన్నవి. నా భర్త ప్రమాదంలో గాయపడి హాస్పటల్లో చికిత్స పొందుతున్న సమయంలో నేను, నా భర్త బాగోగులు చేసుకునేందుకు హాస్పటల్లో ఉన్నాను. ఆ సమయంలో అదునుగా చూసుకొని నా భర్త యొక్క తమ్ముడు మరియు అతని కుమారుడు తాటికాయల అన్వేష్ వీరు నా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి పైన పేర్కొన్న కాగితాలు అన్ని తీసుకున్నారు. నా భర్త అంత్యక్రియలు అనంతరం నేను వెళ్ళి నా ఇంట్లో వెతుగగా ఎలాంటి కాగితాలు లేవు. ఏమయ్యయని పై వ్యక్తులను అడుగగా మా వద్దనే ఉన్నవి అని నీ భర్తకు మేము కొన్ని డబ్బులు ఖర్చు చేసామని అవి ఇస్తేనే మీ కాగితాలు ఇస్తామని బెదిరించినారు. దాంతో నా భర్తకు లెబర్ కార్డు ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ డబ్బులు రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు)లు వారికి ఇచ్చినాను. అయిన నా కాగితాలు నాకు తిరిగి ఇవ్వకుండా, నేను అప్పులు ఇచ్చిన వారి ఇంటికి వెళ్ళి అప్పు పత్రాలు చూపెట్టి వారిని బెదిరించి అప్పు మొత్తాన్ని వసూలు చేసుకున్నారు. ఇట్టి విషయమై నేను వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ యందు తేది.13-10-2025 రోజున ఫిర్యాదు చేసి న్యాయంగా నాకు రావాల్సిన డబ్బులు, అప్పు పత్రాలు నాకు ఇప్పించాలని కోరగా, సదరు పోలీస్ ఎస్.ఐ. సాయిబాబు వారు నా ఫిర్యాదును పట్టించుకోకపోగా నీకు పిల్లలు లేరు, ఇన్ని డబ్బులు నీవు ఏమి చేసుకుంటావని హేళనగా మాట్లాడి, నా ప్రత్యార్థులకు సపోర్టు చేస్తూ మిగితా అప్పు డబ్బులు వారికే ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు. ..2వ పేజీ

## - బాధితురాలు పైసలు ప్రత్యర్థులకు ఇప్పించారు

### - కలుషితం ఐన ఖాకీలకు ఏజెంట్లుగా మారిన నాయకులు నాకు అన్యాయం చేశారు

### - వర్ధన్నపేట ఎస్సై తీరుపై వితంతు మహిళ తీవ్ర ఆరోపణలు

జూన్ 8 వర్ధన్నపేట/ వరంగల్:- (ప్రజా కలం ప్రతినిధి )

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన తాటికాయల లక్ష్మి అనే వితంతు మహిళ తనకి రావాల్సిన 3 లక్షల రూపాయలు మరియు తన భర్త మరణానంతరం వారసత్వంగా తన భర్తకి రావాల్సిన హిస్సా భూమి, ఇల్లు, ఇంటి అడుగు స్థలం వ్యవహారంలోనూ తన భర్త కుటుంబ సభ్యుల వల్ల అన్యాయం జరిగిందంటూ భాధిత మహిళ స్థానిక వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, తనకు న్యాయం చేయాల్సిన పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ తన ప్రత్యర్థులతో కుమ్మక్కై తనకు రావలసిన అప్పు పైసలు తన ప్రత్యర్థులకు ఇప్పించాడని సోమవారం జిల్లా కలెక్టర్ కు మరియు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. ప్రజలకు రక్షణ కల్పించి న్యాయం చేయాల్సిన పోలీస్ వ్యవస్థపై ఓ వితంతు మహిళ చేసిన ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. తనకు రావాల్సిన లక్షల రూపాయలు, కుటుంబ ఆస్తుల వ్యవహారంలో న్యాయం కోసం పలుమార్లు వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

బాధిత మహిళ లక్ష్మి ఆరోపణల ప్రకారం, తన భర్త మరణించడానికి ముందు ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక ఎలిషా వారి కుటుంబ సభ్యులకు 4 సం. ల క్రితం లక్ష రూపాయలు మరియు ఇతర బంధువులకు మరో రెండు లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడని, అందుకు సంబంధించిన అప్పు పత్రాలని మన ఇంటిలో భద్రపరిచారని తెలిసింది. అయితే తన భర్త మరణించిన తర్వాత తన భర్త కుటుంబ సభ్యులకు తనకి జరిగిన ఆర్థిక గొడవల్లో తన కుటుంబ సభ్యులు తనను కొట్టి ఇంట్లోంచి గెంటివేశారని, అంతేకాకుండా పత్రాలు మరియు ఇన్సూరెన్స్ బాండ్లు కనీసం తన ఆధార్ కార్డు కూడా ఇవ్వకుండా గెంటేసారని ఆరోపించింది. అయితే తన భర్త మరణం నాటికి మల్లెపాక ఎలీష వారి కుటుంబ సభ్యులకు ఇచ్చిన అప్పు పైసలు వడ్డీతో కలిసి మూడు లక్షల అయ్యాయని భర్తను కోల్పోయి కష్టకాలంలో ఉన్న తనకు డబ్బులు ఇవ్వాలని వారిని అడగగా వారి కుమారుడైన అఖిల్ తన వరసకు బాబాయి అయినటువంటి కొత్తపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తూల్ల రవి అనే వ్యక్తికి లక్షా 40 వేల రూపాయలు ఇచ్చి నాకు ఇవ్వాల్సిందిగా చెప్పారని అయితే సదరు రవి నాకు అట్టి రూపాయలు పోలీసుల సమక్షంలో ఇస్తానని నమ్మించి పోలీస్ స్టేషన్కు రప్పించి పూర్తి డబ్బులు ఇవ్వము అని 50,000 మాత్రమే తీసుకోవాలని నాపై సబ్ ఇన్స్పెక్టర్ చేత ఒత్తిడి చేయించారని అందుకు నేను ఒప్పుకోకపోతే సరికి నాకు సమాచారం ఇవ్వకుండానే సదరు లక్ష నలభై వేల రూపాయలు నా ప్రత్యర్థులైన మా మరిది రాములు మరియు అతని కుమారుడు అన్వేష్ కు ఇచ్చి తనను మోసం చేశారని తెల్పింది. విషయం తెలుసుకున్న తాను అదే పోలీస్ స్టేషన్ వేదికగా తూల్ల రవికి ఫోన్ చేయించగా వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు సూచనల మేరకు తన వద్ద ఉన్న నా డబ్బులు నా మరిది మరి అతని కుమారుడు అన్వేషకు ఇచ్చినట్లు రవి తెలిపాడని లక్ష్మీ ఆవేదనతో వెలుబుచ్చింది. అయితే తన భర్త సమయంలో తను ఇంట్లో లేని సమయంలో తన ఇంట్లో ఉన్న ప్రామిసరీ నోట్లు ఇన్సూరెన్స్ కాగితాలు తన ప్రమేయం లేకుండా దౌర్జన్యంగా లాకెళ్ళారని తన భర్త మరణం తర్వాత భూమి సంబంధిత వివాదాల్లో తాను నష్టపోయానని, తనకు న్యాయం చేయాలని ఎంత వేడుకున్నా తన ఫిర్యాదును పోలీసులు సక్రమంగా పరిగణనలోకి తీసుకోలేదని పేర్కొంది. ముఖ్యంగా వర్ధన్నపేట ఎస్సై వ్యవహరించిన తీరుపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది.

**“స్టేషన్ చుట్టూ తిరిగిందే గానీ న్యాయం దక్కలేదు”**

ఫిర్యాదుదారు కథనం ప్రకారం, న్యాయం కోసం ఎన్నిసార్లు అధికారుల వద్దకు వెళ్లినా స్పందన ఆశించిన స్థాయిలో లేకపోయిందని, చివరకు ఉన్నతాధికారుల జోక్యం కోరాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ప్రతిసారి ఆశతో వెళ్లి నిరాశతో తిరిగి వచ్చానని ఆమె వాపోయినట్లు సమాచారం.

**ప్రశ్నల వర్షం కురిపిస్తున్న ఫిర్యాదు**

- ఫిర్యాదుదారుకి రావాల్సిన అప్పు పైసలు నిజమేనా అవి నిజంగా ఎవరి పేరిట ప్రామిసరీ నోట్లు ఉన్నాయి పోలీసులు పరిశీలించారా?
- కేసు విషయంలో ఆలస్యం ఎందుకు జరిగింది?
- బాధితురాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం ఎంత?
- ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారా?

అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.


**కంచే చేను మేస్తే... ఉన్నతాధికారుల జోక్యం కోరుతున్న బాధితురాలు**

తన భర్త కష్టపడి సంపాదించి భవిష్యత్తు భరోసా కోసం ఇతరులకు వడ్డీకి ఇచ్చిన అప్పు రూపాయలను తనకు ఇవ్వకుండా తన భర్త కుటుంబ సభ్యులు అడ్డుపడుతున్నారని తాను ఇచ్చిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి తనకు డబ్బులు ఇప్పించాల్సిన ఒక ఎస్సై ఏకపక్షంగా వ్యవహరించి న్యాయంగా తనకు రావాల్సిన డబ్బులను అన్యాయం చేసి బెదిరించి నా భర్త కుటుంబ సభ్యులకు అన్యాయంగా ఇప్పించాడని ఇట్టి విషయంపై న్యాయ విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, తనకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ విజ్ఞప్తి చేసింది. ఈ ఆరోపణలపై పోలీస్ శాఖ స్పందన తెలియాల్సి ఉంది.

ఆరోపణలు నిజమా కాదా అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉన్నప్పటికీ, బాధిత మహిళ చేసిన ఫిర్యాదు ప్రస్తుతం వర్ధన్నపేట పోలీస్ వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇట్టి విషయమై వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఎస్సై సెలవులో ఉన్నట్లు తెలుస్తోంది..

## రహదారి ఆక్రమించారని ప్రజావాణిలో రైతు ఫిర్యాదు..

### - వ్యవసాయ క్షేత్ర దారి ఆక్రమణ తొలగించాలని విజ్ఞప్తి



జగిత్యాల్ ప్రతినిధి జూన్ 8 (ప్రజాకలం) జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రే గుంట గ్రామానికి చెందిన రై తు పూదరి నాగరాజు తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే ర హదారిని ఆక్రమించారని ఆ రోపిస్తూ ప్రజావాణిలో ఫి ర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ సర్వే నంబర్ 454లో ఉన్న తమ వ్యవసాయ భూ మికి ప్రభుత్వ రహదారి ఉ న్నప్పటికీ, సర్వే నంబర్ 455లో ఉన్న కొందరు వ్య క్తులు ఆ దారిని ఆక్రమించా రని తెలిపారు. ఈ విషయం పై హైకోర్టును ఆశ్రయించగా తనకు అనుకూలంగా తీ ర్పు వచ్చినప్పటికీ, ఇప్పటికీ వ్యవసాయ క్షేత్రానికి వెళ్ల కుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పం దించి ఆక్రమణలను తొల గించి తమకు న్యాయం చే యాలని కోరారు. సమస్య ను పరిష్కరించకపోతే కు టుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్య చేసుకునే ప రిస్థితి ఏర్పడుతుందని హె చ్చరిస్తూ ప్రజావాణిలో విన తిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీ లో మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేసి సర్టిఫికెట్ నూతన దంపతులకు అందజేత

### - పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, జూన్ 08 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యాలయం లో సోమవారం రోజున గుల్లకోట గ్రామానికి చెందిన భూసారపు శ్రీనివాస్ కూతురు లహరి నీ చెగ్యాం గ్రామానికి చెందిన బందెల శ్రీకాంత్ తో వివాహం జరుగగా సోమవారం రోజున గ్రామ పంచా యతీ కార్యాలయం లో మ్యారేజి రిజిస్ట్రేషన్ చేసి సాక్షుల ఆధ్వర్యం లో మ్యారేజ్ సర్టిఫికెట్ ను నూతన దంపతులకు గ్రామపంచాయతీ కార్యదర్శి వి నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, సాక్షుల ఆధ్వర్యం లో నూతన దంపతుల కు సర్టిఫికెట్ అందజేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి వి నవీన్ కుమార్ తెలిపారు.



## ప్రజా పాలనతో కొత్తపెల్లి ప్రగతి పథం సాధ్యం

### - గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే బలమని నాయకుల వెల్లడి

### - వర్ధన్నపేట ఎ పి ఎమ్ గుగులోతు జిమ్మిలాల్

జూన్ 08, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభ ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల మెరుగుదలపై గ్రామస్తులతో అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏపీఎం గుగులోతు జిమ్మిలాల్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి కొత్త దిశ లభిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



అనంతరం గ్రామ సర్పంచ్ కౌడగాని సునీత మాట్లాడుతూ ప్రజల సహకారంతో కొత్తపెల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న పాలకవర్గం, అధికారులు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దివ్య, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందనే ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా

### - పరామర్శతో పాటు రూ.4 వేల ఆర్థిక సహాయం అందజేత..

### - మానవత్వాన్ని చాటుకున్న కౌడగాని బ్రదర్స్.

జూన్ 8 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నాగులగాని జైయిన్‌రావు అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి అండగా నిలుస్తూ పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా మానవత్వాన్ని చాటుకున్నారు. విషయం తెలుసుకున్న ఆయన, కౌడగాని బ్రదర్స్‌తో కలిసి ఆదివారం మృతుని నివాసానికి వెళ్లి జైయిన్‌రావు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం రూ.4 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉ



దారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారి సేవా భావాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో అరె సంఘం పెద్దమనిషి కదం మహేందర్, మోతాజీ, శ్యామ్‌రావు, అంజయ్య, చిరంజీవి, నర్సింగరావు, సైదులు, రవి, చిట్టిస్వామి పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించిన ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్



మల్హర్, జూన్ 08 ప్రజాకలం ప్రతినిధి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు గ్రామసభ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ముగింపు సభకు ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపూరావు, ఎంపీడీవో కె. క్రాంతి కుమార్, కొయ్యూరు ఎస్.ఐ శ్రీ రాజన్ కుమార్, ఎంఈఓ లక్ష్మణ్ హాజరయ్యారు. వారితో పాటు మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామాభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, పారిశుద్ధ్యం మెరుగుదల వంటి ముఖ్యమైన అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. అనంతరం గ్రామస్తులకు వీటి ప్రాముఖ్యతపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ప్రజా పాలనతో వార్డు అభివృద్ధి మహర్దశ

### - 12వ వార్డు ప్రత్యేక సభలో ప్రజల సమస్యలపై చైర్మన్ సారంగపాణి సమీక్

జూన్ 8, ప్రజాకలం ప్రతినిధి:(వర్ధన్నపేట)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక వార్డు సభకు మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలపై స్థానికులతో ప్రత్యక్షంగా చర్చించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా అందుతున్నాయా అనే అంశాన్ని సమీక్షించిన చైర్మన్, వార్డు అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా పాలన––ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి వార్డులో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. వార్డు పరిధిలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారంతో వర్ధన్నపేట పట్టణాన్ని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ పాలకుర్తి సారంగపాణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తిరుపెల్లి వాణి, వార్డు అధికారి దీప్తి, రాజేందర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, హెల్త్ అసిస్టెంట్ అనిల్, ప్రజాప్రతినిధులు తిరుపెల్లి కుమారస్వామి, రాకేష్, మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వీఓఏల జీతాల్లో సీసీల ‘గ్రేడింగ్’ కోతలు..

### మల్హార్‌లో ఐకేపీ సిబ్బంది ఆగ్రహం

మల్హార్, జూన్ 08 ప్రజాకలం ప్రతినిధి : మల్హార్ రావు మండలంలో ఐకేపీ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీలు) గ్రేడింగ్ విధానం సాకుతో వీఓఏల జీతాలు నిలిపివేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గత పదేళ్లుగా అమలువుతున్న గ్రేడింగ్ విధానాన్ని ఆసరాగా చేసుకుని మండల వ్యాప్తంగా ఉన్న మొత్తం 34 మంది వీఓఏలలో ప్రతి నెలా కచ్చితంగా ఎవరో ఒకరి జీతానికి కోత పెడుతున్నారని బాధితులు మండిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో జరిగే చిన్నపాటి గొడవలను మనసులో పెట్టుకుని, వీఓఏలకు జీతాలు రాకుండా చేయడమే సీసీలు పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజా ఉదాహరణగా, తాడిచెర్లలోని అరుణోదయ వీఓఏకు ఏప్రిల్, మే నెలలకు గానూ రావాల్సిన రూ. 10,000 జీతాన్ని రాకుండా నిలిపివేశారని ఆరోపించారు. నెలకు రూ. 40,000 పైగా పెద్ద మొత్తంలో జీతాలు తీసుకునే సీసీలకు ఎలాంటి గ్రేడింగ్ విధానం కానీ, జీతాల కటింగ్స్ కానీ ఉండవని, కానీ తక్కువ జీతం వచ్చే తమపైనే ఎందుకు ఈ కడుపుమంట అని వీఓఏలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా పునరావృతమవుతున్న ఈ జీతాల నిలిపివేత సమస్యపై సెర్ప్, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని పరిశీలించి, తమకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

( వరంగల్/పర్వతగిరి) జూన్ 08, ప్రజాకలం ప్రతినిధి పర్వతగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందించినట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి తెలిపారు. పర్వతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనీ పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభ తేదీకి ముందే అన్ని పాఠశాలలో పాఠ్య పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్ మధ్యాహ్న భోజనం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లు మరియు ఎంఆర్సి సిబ్బంది శిల్ప జయరాజ్ సీ ఆర్ పి లు ప్రవీణ్ సుధా శ్రీనివాస్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





# వేములవాడలో దొంగల దుస్సాహసం

## -భక్తురాలి మంగళసూత్రం అపహరణ

## - 24 గంటల్లోనే నిందితులకు పోలీసుల ఉచ్చు

వేములవాడ మే 08 (ప్రజా కలం ప్రతినిధి) : వేములవాడకు దర్శనానికి వచ్చిన ఓ మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని దారుణంగా లాక్కెళ్లిన ఇద్దరు చైన్ స్నాచర్లను వేములవాడ టౌన్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే అరెస్ట్ చేసి, అపహరించిన బంగారు మంగళసూత్రంతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వేగవంతమైన దర్యాప్తు, సమర్థవంతమైన చర్యలతో కేసు త్వరితగతిన ఛేదించబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన అకమ్మ అశోక్ (29), పంజా చందు (31) సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో నిందితులు ముందుగా సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పార్క్ చేసి ఉన్న హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌ను దొంగిలించి, అదే వాహనంపై వేములవాడకు చేరుకున్నారు. న్యాల్కల్ గ్రామానికి చెందిన మాముళ్ల నవనీత కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చి ఎస్ఆర్ఆర్ పార్కింగ్ ప్రాంతంలో నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున 4 గంటల నుంచి 4.30 గంటల మధ్య నిందితులు ఆమె మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కునేందుకు ప్రయత్నించారు. బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమె మెడను పట్టుకుని,నోటిని మూసివేసి ఊపిరాడకుండా చేసి బలవంతంగా మంగళసూత్రాన్ని లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వెంటనే కేసు నమోదు చేసిన వేములవాడ టౌన్ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుల వద్ద నుంచి సుమారు 20.120 గ్రాముల బంగారు మంగళసూత్రం, అలాగే ఏపి28 బిపి 3153 నంబర్ గల హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను పట్టుకుని, బాధితురాలి ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన ఎస్ఐ రాంమోహన్, పీసీలు గోపాల్, పంతులు, బ్లూ కోల్ట్ పీసీ సంపత్‌లను వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులు తమ విలువైన నగలు, వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ సూచించారు.

# అధికారిక ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఫోటో లేకపోవడం బాధాకరం

## - వార్డు సమస్యలు పరిష్కరించిన తర్వాతే మరో సభ ఏర్పాటు చేయాలి

## - గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 20వ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

గజ్వేల్: 08 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 20వ వార్డులో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ వార్డు సభ వేదిక వద్ద ఏర్పాటు చేసిన అధికారిక ఫ్లెక్సీ పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రం అధికారిక ఫ్లెక్సీలో లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. స్థానిక శాసనసభ్యుని ఫోటోను విస్మరించడం నిబంధనలకు విరుద్ధమని, ఇది ముమ్మాటికీ ప్రోటోకాల్ ఉల్లంఘించడమేనని ఆయన మండిపడ్డారు. వార్డు సభలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను పూర్తిగా పరిష్కరించిన తర్వాతే మరో సభను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే ప్రజలకు అధికారులపై, నాయకులపై నమ్మకం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. వార్డులోని సీసీ రోడ్లపై ప్రమాదకరంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను తక్షణమే మరమ్మతు చేయాలని కోరారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ,రోడ్డు వంటి ఇతర సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.






# బాధితుడికి చెలిమి ఫౌండేషన్ చేయూత

## - చెలిమి ఫౌండేషన్ 87వ సహాయ కార్యక్రమం

## - బాధితుడికి రూ. 40,000 ఆర్థిక సహాయం



గజ్వేల్: 08 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామానికి చెందిన, ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలో నివాసముంటున్న బైక్ మెకానిక్ తూం దేవేందర్ వైద్య ఖర్చుల నిమిత్తం “చెలిమి ఫౌండేషన్” మరియు వారి మిత్రుల బృందం అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. దేవేందర్ వృత్తిరీత్యా బైక్ మెకానిక్ గా జీవనం సాగిస్తున్నారు. గతంలో ఆయనకు గుండె శస్త్రచికిత్స (హార్ట్ సర్జరీ) జరగడంతో నిరంతరం మందులు వాడుతున్నారు. అయితే, ఇటీవల ఆయన ఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో పాటు మెదడులో రక్తం గడ్డకట్టడం (బ్లడ్ క్లాట్) జరిగింది. దీంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఆయన్ను సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అక్కడ ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చవుతుండటం, దేవేందర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ విషయంపై సమాచారం అందుకున్న “చెలిమి ఫౌండేషన్” వెంటనే స్పందించింది. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు చెలిమి ఫౌండేషన్ తరపున రూ. 15,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. దీనికి తోడు చెలిమి ఫౌండేషన్ మిత్రులు ప్రత్యేకంగా స్పందించి, తమ వంతుగా మరో రూ. 25,000 విరాళాలను సేకరించారు. మొత్తంగా సేకరించిన రూ. 40,000 ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు దేవేందర్ కుటుంబ సభ్యులను నేరుగా కలిసి, వారిని పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండెషన్ ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, యాట ఆంజనేయులు, పెద్దూరి శ్రీనివాస్, టెంటు మెతుకు నర్సింలు, చేపూరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి మహా సభకు సర్వం సిద్ధం

## ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సీతక్క

## తెలంగాణ మహిళల ఆర్థిక సాధికారతకు మరో మైలురాయి



హైదరాబాద్:జూన్ 8: ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ చరిత్రలో మరో కీలక ఘట్టానికి హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదిక కానుంది. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకు వస్తూ నిర్వహిస్తున్న మహా మహిళా సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి సుమారు 25 వేల మంది మహిళలు హాజరవుంటారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణారావు, అన్ని శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. గత రెండేళ్లగా మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాల విస్తరణ, వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఈ సభ ప్రతీకగా నిలవనుందని స్పష్టం చేశారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారని, మహిళా సంఘాల రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచేలా సీఎం కీలక ప్రకటన చేయను న్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.500 కోట్ల చెక్కులను, మహిళా సంఘాల ఆర్టీసీ అద్దె బస్సుల హైర్ చార్జీల కింద రూ.20.30 కోట్ల చెక్కులను పంపిణీ చేయనున్నారు. అలాగే, కొత్త బస్సుల కొనుగోలు కోసం టీజీఎస్ఆర్టీసీకి రూ.199 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందజేస్తారు. ఈ మహాసభలో ప్రత్యేక ఆకర్షణగా మహిళా సంఘాలు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిచ్చిన 553 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించనున్నారు. మహిళల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వినూత్న రవాణా నమూనా రాష్ట్రంలో మహిళా సాధికారతకు కొత్త గుర్తింపుగా నిలవనుంది. దీంతో పాటు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు రూ.10,700 కోట్ల మేర కలిగిన ఆదా ప్రయోజనాలతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళల జీవితా ల్లో తీసుకొచ్చిన మార్పులను ఈ సభలో వివరించ నున్నారు. ఇప్పటికే జిల్లాల నుంచి వేలాది మంది మహిళలు తమ సంఘాలకు చెందిన సొంత బస్సుల్లో హైదరాబాద్‌కు తరలివచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి మహిళా శక్తి ఒకే వేదికపై సమీకృతం కానున్న ఈ సభ, తెలంగాణ మహిళల ఆర్థిక ప్రగతి ప్రయాణానికి మరో చారిత్రక మైలురాయిగా నిలవనుంది. కాగా, సభ ఏర్పాట్లను మంత్రి సీతక్క సోమవ స్వయంగా పరిశీలించారు. అన్ని శాఖలు సమన్వయంగా పనిచేసి సభ సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థను నడిపించే భాగస్వాములుగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, వ్యాపార విస్తరణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి మహిళా సంఘ సభ్యురాలు ఈ మహాసభలో భాగస్వామ్యం కావాలని, మహిళా శక్తి ఐక్యతను చాటి ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వడ్రంగి షాపు, ఇల్లు పూర్తిగా దహనం.. రూ. 10 లక్షల ఆస్తి నష్టంప్రభుత్వం మరియు దాతలు ఆదుకోవాలని వినతి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 08:

మెండోరా మండల పరిధిలోని తాటిపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన ఘోర ప్రమాదంలో ఒక నిరుపేద వడ్రంగి కార్మికుడి కుటుంబం రోడ్డున పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తాటిపల్లి సంతోష్ (తండ్రి: రాములు, విశ్వబ్రాహ్మణ వృత్తిదారుడు) స్థానికంగా వడ్రంగి (కార్పెంట్రీ) వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, నిన్న రాత్రి అతని వడ్రంగి షాపులో అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో షాపులో ఉన్న విలువైన వడ్రంగి పనిముట్లు, గేజ్ మిషన్, కస్టమర్లకు సంబంధించిన విలువైన కట్టెలు మరియు ఇతర సామాగ్రి పూర్తిగా బూడిదయ్యాయి. మంటలు పక్కనే ఉన్న అతను నివసిస్తున్న కిరాయి ఇల్లానికి కూడా వ్యాపించడంతో ఇల్లు కూడా పూర్తిగా దహనమైంది. ఈ ప్రమాదం వల్ల సంతోష్‌కు చెందిన సుమారు రూ. 8 లక్షల విలువైన వృత్తి సామగ్రి, అలాగే రూ. 2 లక్షల విలువైన గృహోపకరణాలు, ఇల్లు కలిపి మొత్తంగా సుమారు రూ. 10 లక్షల మేర భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. ఉండటానికి ఇల్లు, తినడానికి తిండి లేక, చేతిలో ఉన్న ఉపాధి కోల్పోయి ఆ కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఆవేదనలో ఉంది. అధికారులు బాధ్యత వహించాలి: బాధితుడి ఆవేదనఈ ప్రమాదానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని, వారే దీనికి పూర్తి బాధ్యత వహించాలని బాధితుడు సంతోష్ కన్నీరుమున్నీరయ్యాడు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని



కోరుతూ స్థానిక తహసిల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు. అండగా ఉంటాం: అఖిల భారతీయ విశ్వకర్మ సంఘంబాధిత కుటుంబాన్ని అఖిల భారతీయ విశ్వకర్మ సంఘం వేల్పూర్ మండల అధ్యక్షుడు నూనె గంగాధర్ చారి మరియు ముఖ్య నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడు పేదరికంలో ఉన్న సంతోష్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం తరపున బాధితుడికి పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమాజంలోని దాతలు కూడా మానవతా హృదయంతో స్పందించి, ఈ నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సహాయం చేయాలనుకునే దాతలు సంప్రదించాల్సిన నెంబర్:బాధితుడు తాటిపల్లి సంతోష్ ఫోన్ నెంబర్ (PhonePay/GooglePay): 8897386229

# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన అక్లూర్ సర్పంచ్ జిన్నా జనార్ధన్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)జూన్ 08:



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని అక్లూర్ గ్రామ సర్పంచ్ జిన్నా జనార్ధన్ సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ ఛాంబర్ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించి, ముఖ్యంగా అక్లూర్ గ్రామానికి కొత్త బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జిన్నా జనార్ధన్ మాట్లాడుతూ.. అక్లూర్ గ్రామంలో సరైన రవాణా వసతులు లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు, ముఖ్యంగా విద్యాభ్యాసం కోసం పట్టణాలకు వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే వృద్ధులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తుల ప్రయాణ కష్టాలను తీర్చేందుకు వెంటనే కొత్తగా ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ విన్నపంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రవాణా శాఖ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

# ముంబైలో ప్రజా సేవకుడికి 50 ఏళ్ల వసంతాలు పూర్తి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 06:

ముంబై మహానగరంలో సామాజిక ప్రజా సేవలో ముందునిలిచే యువకుడు, నిత్యసంతోషి, అందరిలో కలసిపోయే స్వభావం గల ఉత్తముడైన



ఎలిగేటి ఆనంద్ గారి 50 ఏళ్ల వసంతాల పుట్టినరోజు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వీరు ప్రభాదేవి లోని డాక్టర్ అంబేడ్కర్ నగర్ రాహివాసి. ఈ గోల్డెన్ జూబ్లీ జన్మదిన సంబరంలో కుల పెద్దలు, పద్మశాలి సంఘ ప్రముఖులు కటకం రాజన్న, ద్యవరశెట్టి విలాస్, గట్టుపెల్లి గంగాధర్, పూల రామలింగం, గుర్రపు మధుసూదన్, సంగిశెట్టి భాస్కర్, గురుదు హరిదాస్, కట్కం రాజు, కోమటి వెంకటేష్ తదితర క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు. ఆరంభంలో శ్రేయోభిలాషులు క్యాండిల్ వెలిగించి, పుష్ప గుచ్ఛం ఇచ్చి, కేక్ కట్ చేసి, బర్త్ డే పాట పాడి ఎలిగేటి ఆనంద్ పై దీవెనలు వెదజల్లరు. ఈసందర్భంగా ఆయనకు అందరు మనసార ఆశీస్సులు ఇచ్చి శుభాకాంక్షలు తెల్పారు.



# కడికోట హనుమాన్ దేవాలయం దగ్గర ఉన్న రెండు నాళాలు మాయం

-భారీ వర్షం పడినప్పుడు ఎక్కడ పోలేక శివగంగా ఆలయంను ముంచేస్తున్న వర్షపునీరు
-భారీ వర్షం పడినప్పుడు చెరువుల తలపుస్తున్న ప్రధాన రహదారి
-మాయమైన రెండు నాళాలను పునరుద్దించాలని కోరుతున్న స్థానిక ప్రజలు
-వర్షం పడినప్పుడు భారీ వరద కారణంగా ఎదురుగా హనుమాన్ దేవాలయం ఇటు శివగంగ అటు మసీదు లకు ఇబ్బందులు
- వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు దృష్టి సాదించాలి
-మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారిగళ్ళ లాజర్

మహేశ్వరం, జూన్ 08, (ప్రజా కలం)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గడికోట దగ్గర గతంలో రెండు నాళాలు ఉండేవి అవి మాయం చేయడం చేయడంతో భారీ వర్షం పడినప్పుడు మహేశ్వరం ప్రధాన రహదారి ఎదురుగా ఉన్న హనుమాన్ దేవాలయం ఇటు శివగంగ ఆలయం మసీదు లలోకి వర్షం నీరు ముంచేత్తుందని మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు బంగారిగళ్ళ లాజర్ అన్నారు. సందర్భంగా లాజర్ మాట్లాడుతూ ఆలయాలు మునిగిపోవడంతో పాటు ప్రధాన రహదారి మునగడంతో వానదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి అయినా ఎవరు పట్టించుకోవడంలేదని బంగారు లాజరు ఆందోళన వ్యక్తం చేశారు.భారీ వర్షం పడినప్పుడు వాహనదారులకు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అయినా ఎవరు పట్టించుకోకపోవడం ఆయన అన్నారు. అసలు అక్కడ నాళాలు ఎవరు మాయం చేశారు ఎందుకు మాయం చేశారు వాటిపై గ్రామపంచాయతీ అధికారులు వెంటనే దర్యాప్తు చేసి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షం పడినప్పుడల్లా చెరువులా తలపిస్తున్న ప్రజలకు వాన దారులకు ఇబ్బందులు కలుగుతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని లాజర్ ప్రశ్నించారు. వాహనదారులకు దేవాలయాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని లాజర్ కోరారు.



# క్రికెటర్ కు అభినందించి ఆర్థిక భరోసా ఇచ్చిన జగ్గారెడ్డి.

- క్రికెటర్ నెవిన్ మానిత్ ను అభినందించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- క్రికెట్ లో మరింతగా రాణించేందుకు
తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని క్రికెటర్ మానిత్ కు హామీ.



సంగారెడ్డి ప్రతినిధి జూన్ 08( ప్రజా కలం):
సంగారెడ్డి పట్టణానికి చెందిన వర్ధమాన క్రికెటర్ నెవిన్ మానిత్‌ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మానిత్ ప్రతిభను మానిత్ తండ్రి, కాంగ్రెస్ నాయకుడు, ఫిజియోథెరపిస్ట్ అయిన మధు ద్వారా తెలుసుకున్న ఆయన, భవిష్యత్తులో మంచి క్రికెటర్ గా ఎదగడానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మానిత్ ఇంకా మెరుగైన శిక్షణ పొందడానికి, వేర్వేరు టోర్నమెంట్లలో ఆడటానికి అయ్యే పూర్తి ఖర్చులను తానే భరిస్తానని జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో మరింత బాగా ఆడి సంగారెడ్డి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జగ్గారెడ్డి ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో రాణి స్తున్న 18 ఏళ్ల నవీన్ మానిత్ ఇటీవలే ఇంటర్ పూర్తి చేశాడు. చిన్నప్పటి నుండి క్రికెట్ మీద ఉన్న ఇష్టంతో కష్టపడి ఆడుతూ రాణిస్తున్నాడు.
:జాతీయ స్థాయి లో ప్రతిభ
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ సి. తరపున 2024 లో బీహార్ (పాట్నా) లో జరిగిన అండర్-17 జాతీయ పోటీల్లో తెలంగాణ తరపున ఆడాడు. 2026 లో చండీగఢ్‌లో జరిగిన అండర్-19 జాతీయ పోటీల్లో కూడా పాల్గొని రాణించాడు.వెంకటస్వామి గోల్డ్ కప్ సీనియర్ లీగ్‌లో మెదక్ జిల్లా తరపున ఆడుతూ మహబూబ్‌నగర్ జట్టుపై హాఫ్ సెంచరీ చేశాడు.
ఢిల్లీలోని ఒక ప్రముఖ క్లబ్ తరపున ఆడుతూ అద్భుతమైన సెంచరీ చేశాడు ప్రస్తుతం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లీగ్స్‌లో స్పోర్టి క్లబ్ తరపున టి.20, వన్డే, టూ-డే మ్యాచ్‌లు ఆడుతున్నాడు.
కోచ్‌ల శిక్షణలో రాటుదేలి..
ఆరవ తరగతి నుంచే ఎమ్మెస్ క్రికెట్ అకాడమీలో కోచ్ చంద్రమౌళి, ఇనాంల దగ్గర మానిత్ క్రికెట్ నేర్చుకున్నాడు. హెచ్ సిఏ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో మరింతగా ఎదిగాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇక్బాల్ క్రికెట్ అకాడమీలో కోచ్ ఇక్బాల్ దగ్గర శిక్షణ పొందుతున్నాడు.. ఈ అభినందన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, మాజీ క్రికెటర్ రఘు తదితరులు పాల్గొని మానిత్‌ను అభినందించారు. జగ్గారెడ్డి ఇచ్చిన మద్దతుతో మానిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తంచేశారు.

# 57 ఎంబీఎస్సీ కులాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: సజ్జలకు బైరి వెంకటేశం విజ్ఞప్తి



విజయవాడ:08 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)
రాష్ట్రంలోని 57 ఎంబీఎస్సీ కులాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, మాజీ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డిని కోరారు. సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బైరి వెంకటేశం మాట్లాడుతూ,57 ఎంబీఎస్సీ కులాలకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలను ఆర్డీవో స్థాయిలో కాకుండా తహసీల్దార్ ద్వారానే జారీ చేయాలని కోరారు. అలాగే మాల,మాదిగ కులాలతో కలపకుండా 57 ఎంబీఎస్సీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు.ఈ అంశాల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి,57 ఎస్సీ కులాల సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.త్వరలోనే పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో 57 ఎంబీఎస్సీ కులాల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి,వారి సమస్యలపై సమగ్రంగా చర్చించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు గంటా రామకృష్ణ పైడి,సీనియర్ నాయకులు గద్దం రామకృష్ణ,మదాసి కురువ, నరేంద్రనాథ్ మాదిగజంగం తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14-15 ఏళ్ల బాలికలందరూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి.

- ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 08: (ప్రజా కలం ): గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను జిల్లాలోని 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలందరూ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడంలో అత్యంత ప్రభావవంతమైనదని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి పూర్తి రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.
వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహలు, భయాందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, అర్హులైన బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి బాలికకు మిషన్ మోడ్‌లో వ్యాక్సినేషన్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఈ వ్యాక్సిన్ ప్రధానంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండేదని, సర్వైకల్ క్యాన్సర్ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు టీవీవీపీ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 12,635 మంది బాలికలు ఉండగా, ఇప్పటివరకు 2,786 మంది మాత్రమే హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకున్నారని తెలిపారు. మిగిలిన అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ అందేలా విద్యాశాఖ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించి, వ్యాక్సిన్ తీసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ప్రజలు అపోహలను నమ్మకుండా వైద్య నిపుణుల సూచనలను పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి బాలిక ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

-17వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ
-మహిళల భద్రత, షీ టీమ్స్ పనితీరుపై అవగాహన కల్పించిన పోలీసులు




గజ్వేల్: 08 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు రైతు వేదిక వద్ద 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వార్డు సభను సోమవారం రోజు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, షీ టీమ్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ మహేష్, ఆంజనేయులు, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు సభల్లో ప్రజలు భాగస్వాములై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం సంతోషకరమన్నారు. సభలో స్థానికులు ప్రధానంగా సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలతో పాటు, నివాస ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను తమ దృష్టికి తెచ్చారని వారు పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరించే దిశగా మున్సిపాలిటీ తరపున కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా షీ టీమ్ ప్రతినిధులు మహిళల భద్రతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా 2014లో తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత కోసం నాటి కేసీఆర్ ప్రభుత్వం 'షీ టీమ్' ను ఏర్పాటు చేసిందన్నారు. మహిళలు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో లేదా మరెక్కడైనా మహిళలను కించపరిచేలా, వేధించేలా ప్రవర్తించే వారిపై షీ టీమ్ కఠినంగా వ్యవహరిస్తుందని పోలీసులు తెలిపారు. బాధితుల పక్షాన నిలబడి వారికి తగిన న్యాయం అందిస్తామన్నారు. ఇటీవలి కాలంలో కొంతమంది యువకులు బైక్ రేసింగ్‌లకు పాల్పడటం, మద్యపానానికి లొంగిపోవడం లేదా గంజాయి వంటి వ్యసనాలకు బానిసై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో తగిన కౌన్సెలింగ్ ఇచ్చి, వారిలో పరివర్తన తీసుకువచ్చేలా షీ టీమ్స్ నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పురపాలక సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# టీజీ 20 కి ఎంపికైన హిషాంత్ ను సన్మానించిన రామయంపేట్ ఎస్ హెచ్ ఓ: సైదా..



గజ్వేల్:08 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన బాకీ లావణ్య, స్వామి దంపతుల కుమారుడు హిశాంత్ టీజీ 20 ( తెలంగాణ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టి 20 ) హైదరాబాద్ ఛాంపియన్ జట్టుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గజ్వేల్ లో బాకీ హిషాంత్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన రామాయంపేట ఎస్ హెచ్ ఓ సైదా.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకుంఠిత పట్టుదల క్రీడా స్పూర్తితో క్రికెట్లో రాణిస్తూ టీజీ 20 కి హిశాంత్ సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందని వారికి క్రికెట్లో మంచి భవిష్యత్తు ఉన్నదని గజ్వేల్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ హిశాంత్ క్రీడల్లో రాణించడానికి వారి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైదా దంపతులు, బాకీ లావణ్య,స్వామి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, జూన్ 08, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ డివిజన్ 57 అల్మాస్గూడ గ్రామం, శేషాద్రి నగర్ కాలనీలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. కాలనీలో రూ. 87 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఉదయం 7:00 గంటలకు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ విచార్ విభాగ్ కో–ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి శేషాద్రి నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాస సోమయ్య స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు.?నాదర్గుల్ డివిజన్–57 పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి కోసం బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారు నిరంతరం శ్రమిస్తున్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యంగా ఈరోజు శేషాద్రి నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకై ఆయన ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదింపులు జరుపుతూ, నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన పట్టుదల, నిరంతర శ్రమ ఫలితంగానే ఈరోజు ఈ సీసీ రోడ్డు పనులు రూపుదాల్చాయని కాలనీ వాసులు మరియు స్థానిక నాయకులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నవారు మల్లారెడ్డి గారు, దిండు శ్రీనివాస్ గౌడ్ గారు, కాలనీ ప్రెసిడెంట్ కాస సోమయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, శంకర్, రాకేష్, శంకర్, లక్ష్మీకాంత్ రెడ్డి, జగత్ రెడ్డి, మహేష్, వెంకటేష్ గుప్తా, చంద్రశేఖర్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

### -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.
### -కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.
### -హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

రాజన్న సిరిసిల్ల, జూన్ 08ట ప్రజా కలం ప్రతినిధిఊ : నక్ష (నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబీటెషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.నక్ష సర్వే పురోగతి తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం




నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ మాట్లాడి సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నక్ష కింద దేశంలోని 150 అర్బన్ లోకల్ బాడీస్ ను ఎంపిక చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీలు ఎంపిక చేశారని తెలిపారు. జూలై నెలాఖారులోగా మొత్తం సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పకడ్బందీగా పూర్తి చేయిస్తాం

వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష కార్యక్రమం కింద ఐదు విలీన గ్రామాల్లో కలిపి మొత్తం 307 బ్లాక్స్ ఉన్నాయని, ఇప్పటివరకు 49 పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 14, 984 ఇండ్లు ఉండగా, 6707 ఇండ్ల సర్వే పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు పకడ్బందీగా పూర్తి చేయిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సేవలకు ఘన గుర్తింపు..

పటాన్‌చెరు జూన్ 8 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్ చేరు రామచంద్రాపురం ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మయూరి నగర్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి ఘన సన్మానం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు విద్యా రంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ సంఘం ప్రతినిధులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో మహిపాల్‌రెడ్డి ఎప్పటికప్పుడు స్పందిస్తూ సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. అనంతరం మాట్లాడిన మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్యా రంగానికి అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు ఉపాధ్యాయుల సంక్షేమానికి తన వంతు సహకారం కొనసాగుతుందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరమేశ్ యాదవ్‌తో పాటు రామచంద్రాపురం ఉపాధ్యాయ సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## మహేశ్వరం మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా కోళ్లపడకల్ గ్రామానికి చెందిన బండ బిక్షపతి నియామకం



మహేశ్వరం, జూన్ 08(ప్రజా కలం)

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మహేశ్వరం మండల ఉపాధ్యక్షుడిగా కోళ్లపడకల్ గ్రామానికి చెందిన బండ బిక్షపతిని నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల యాదీశ్ ప్రకటించారు. శనివారం మహేశ్వరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. విద్యార్థి దశ నుంచే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో చురుకుగా పనిచేసిన బండ బిక్షపతి, జాతీయవాద భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరి మండల స్థాయిలో పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పార్టీ చేపట్టిన ప్రతి ఉద్యమంలో ముందుండి పనిచేసిన బిక్షపతి సేవలకు గుర్తింపుగానే పార్టీ నాయకత్వం ఆయనకు మండల ఉపాధ్యక్ష పదవిని అప్పగించినట్లు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలతో మమేకమై పనిచేసే తీరే ఈ బాధ్యతకు కారణమని నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా బండ బిక్షపతి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మండల ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ సీనియర్ నాయకత్వానికి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల యాదీశ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటంతో పాటు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని బండ బిక్షపతికి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన ఇందిరమ్మ చీరలు

### -తిప్పాపూర్‌లో 100 మందికి పైగా మహిళలకు పంపిణీ



వేములవాడ, జూన్ 08 (ప్రజా కలం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ 7, 8 వార్డుల్లో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా మహిళలు చీరలను అందుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న పథకాలు తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరలు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం సమర్థవంతంగా సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారులు రోజా, రాకేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగుల విష్ణు ప్రసాద్, సయ్యద్ సాబీర్, బొడ్డు లచ్చయ్య, దూలం భూమేష్ గౌడ్, గడ్డం రేణుక, పందిళ్ల దేవేందర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

### - ఎస్పీ మహేష్ బి.గితే.



రాజన్న సిరిసిల్ల జూన్ 08 (ప్రజా కలం ప్రతినిధి) :ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ మహేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్

మహేశ్వరం, జూన్ 8, (ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రంలోని 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో కనీస వైద్య సదుపాయాలు, వైద్య సిబ్బంది కొరత కారణంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మహేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్ ఆరోపించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి ఆసుపత్రి సమస్యలను వివరించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, సాంకేతిక సిబ్బంది లేకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు. డెంటల్ మెషిన్ ఉన్నప్పటికీ సిబ్బంది లేక వినియోగంలో లేదని, స్కానింగ్ సదుపాయాలు, రేడియాలజీ వైద్యులు అందుబాటులో లేక గర్భిణీలు, ఇతర రోగులు ఆర్థిక భారం మోస్తున్నారని పేర్కొన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, పీడియాట్రిక్ ఐసీయూ, గైనకాలజీ ఐసీయూ, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్ సేవలు కూడా పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు.ఆసుపత్రిలో 11 మంది వైద్యులు ఉన్నప్పటికీ కేవలం కొందరు మాత్రమే విధులకు హాజరవుతున్నారని, సమయపాలన పాటించకపోవడం వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అత్యవసర



కేసులకు ప్రాథమిక చికిత్స కూడా అందించకుండా ఉస్మానియా, నీలోఫర్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆసుపత్రి కమిటీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆసుపత్రి పరిస్థితులను పరిశీలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని శ్రవణ్ ఆరోపించారు. మహేశ్వరంతో పాటు ఆమనగల్, కడ్తాల్, కందుకూరు మండలాల ప్రజలు ఈ ఆసుపత్రిపై ఆధారపడుతున్నారని గుర్తుచేశారు. జిల్లా అధికారులు వెంటనే ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### - కలెక్టర్ గరిమ అగ్రవాల్.
### -154 దరఖాస్తుల రాక.

రాజన్న సిరిసిల్ల, జూన్ 08 (ప్రజా కలం ప్రతినిధి): ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చినట్లు అధికారులు తెలిపారు .

సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ వ్యాఖ్యలకు బిజెపి ఆగ్రహం

### - వెంటనే పబ్లిక్ గా క్షమాపణ చెప్పాలి
### -రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి డిమాండ్

మహేశ్వరం, జూన్ 08,(ప్రజా కలం)

తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి రాష్ట్ర సహకార సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి తీవ్రం గా ఖండించారు. కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి ని అగౌరవపూర్వకంగా పేర్కొనడం అనుచితమని,



రేవంత్ రెడ్డి వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించి పబ్లిక్‌గా కిషన్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొలన శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్ల ప్రజలలో తీవ్ర ఆగ్రహం ఉంది అన్నారు. సి ఎం రేవంత్ మాటలు కిషన్ రెడ్డి గారి ప్రజాసేవా చరిత్రను విస్మరించి మాట్లాడడం దారుణం అన్నారు.ఇది సరికాదు ఆయన ఒకే శక్తిగా అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి గా కిషన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.వారి కృషి తో తెలంగాణ కు లక్షల కోట్ల అభివృద్ధి పనులు ప్రధాని మోదీ మంజూరు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అవసరమన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి తక్షణమే తన వ్యాఖ్యలు ఉపసంహరించి, పౌరుల ముందు కిషన్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేకపోతే బిజెపి పార్టీ రాజకీయంగా నే పోరాడుతుంది అన్నారు. కాంగ్రెస్ కు ప్రజాలు ఆగ్రహం వల్ల భయం పట్టుకుందని అన్నారు.అందుకే కాంగ్రెస్ వారు బీజేపీ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తా.

### దాదాయిపల్లి గ్రామ సర్పంచ్ నరసింహారావు దేశ్ పాండే.

ప్రజా కలం ప్రతినిధి మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోనిదాదాయపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో పయనింపజేస్తూ గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని టేక్మాల్ మండలం దాదాయ పల్లి గ్రామ సర్పంచ్ నరసింహారావు దేశ్ పాండే అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానాలు చేశారు. గ్రామని సర్వతో అభివృద్ధి దిశగా పయనింపజేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని, దానికి గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. గ్రామంలో తాగునీటి వ్యవస్థ, మురుగు కాల్వల నిర్మాణం, పారిశుధ్య కార్యక్రమాలు వంటి పలు అంశాలపై గ్రామ సభలో చర్చించారు. అందులో భాగంగా గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు దాదాయపల్లి, మల్కాపూర్ గ్రామాలకు కలిపి 50 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు తో గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట పడటంతో పాటు నేరాల నియంత్రణ, గ్రామ ఆస్తుల పరిరక్షణ, అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక నిఘా, బెల్ట్ షాపులపై నియంత్రణ కు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ తో పాటు సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ:

**ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్**



శంషాబాద్, జూన్ 08,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం, పాలమాకుల గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా ఉత్సాహంగా సాగుతున్న "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ కార్యక్రమం) ముగింపు దశ గ్రామ సభ సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ ముగింపు వేడుకకు స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే , ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య మెరుగుదల ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పాలమాకుల గ్రామాభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలుకుదాం

**- ప్రపంచ దిగ్గజాలకు విశ్వాసం కలిగేలా "ఫ్యూచర్ సిటీ**
**- కాలుష్యం లేని మహానగరంగా కొత్తపట్టణం నిర్మిస్తాం**
**- జిహెచ్ఎంసి డివిజన్ నాయకులతో లక్ష్మారెడ్డి ప్రత్యేక సమావేశం**
**- విపక్షాల గాలి మాటలు నమొద్దు- ప్రభుత్వంపై నమ్మకం ఉంచండి**



**మహేశ్వరం, జూన్ 08,(ప్రజా కలం)**

ఫ్యూచర్ సిటీని అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని కారు కూతలు కూసే బీఆర్ఎస్ నేతల మాటలను పట్టించుకోవద్దని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ మీర్ పేట, నందిహిల్స్, జిల్లెలగూడ, బడంగ్ పేట, నాదర్ గుల్, బాలాపూర్ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తల తో మల్లాపూర్ లోని వై ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ స్కిల్ యూనివర్శిటీ భవనాలను ప్రారంభించ నున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ శ్రేణులను కె ఎల్ ఆర్ కోరారు. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలకు నమ్మకం కలిగేలా ఫ్యూచర్ సిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కాలుష్యం లేని మహానగరం మార్చేందుకు గ్రీన్ ఫార్మా, పర్యావరణహితమైన సంస్థలకే అనుమతులు ఇస్తున్నట్లు కిచ్చెన్నగారు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గానికి మైలురాయి కానున్న ఫ్యూచర్ సిటీలో జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కె ఎల్ ఆర్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏలిమేటి అమరేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నోటీసు-2 జారీ..యాక్షన్ ఇంకా బాకీ.!..

## జూన్ 4న ప్రజా కలం కథనానికి తహసిల్దార్ స్పందన..

**-మరి అక్రమ బట్టీలపై ఇంకా ఎందుకు మౌనం.?**
**-నోటీసుల దశ దాటని వ్యవహారం..ఉక్కుపాదం ఎప్పుడు.?..**
**-ల్యాండ్ కన్వర్షన్ పేరుతో అక్రమాలకు కవచమా.?..**
**-చర్యలు ఆపుతున్న అదృశ్య శక్తులు ఎవరు.?..**
**-ప్రభుత్వ ఆదాయానికి గండి.. బాధ్యులు ఎవరూ.?..**





**పటాన్‌చెరు, జూన్ 8 (ప్రజా కలం) ప్రతినిధి**

పటాన్‌చెరు మండలంలోని చిన్న కంజర్ల, పెద్ద కంజర్ల, ఇంద్రేశం, రామేశ్వరం బండ ప్రాంతాల్లో కొనసాగుతున్న అక్రమ ఇటుక బట్టీల వ్యవహారంపై జూన్ 4న ప్రజా కలం దినపత్రికలో ప్రచురితమైన కథనం పటాన్ చేరు నియోజకవర్గంలో కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆ కథనానికి స్పందించిన పటాన్‌చెరు తహసిల్దార్ హరిబాబు అక్రమ బట్టీల నిర్వాహకులకు రెండో విడత నోటీసులు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. కొందరు భూయజమానులు ల్యాండ్ కన్వర్షన్ చేపట్టినట్లు కూడా పేర్కొన్నారు.

అయితే ప్రజల్లో ఇప్పుడు మరో ప్రశ్న బలంగా వినిపిస్తోంది. నోటీసులు ఇవ్వడం వరకు సరే.. అక్రమాలు నిర్ధారణ అయిన తర్వాత కూడా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే మొదటి విడత నోటీసులు ఇచ్చిన అధికారులు, ఇప్పుడు రెండో విడత నోటీసుల మాట చెబుతున్నప్పటికీ బట్టీల నిర్వహణ మాత్రం యథావిధిగా కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులే నిబంధనల ఉల్లంఘనలను గుర్తించిన తర్వాత కూడా బట్టీలను సీజ్ చేయకపోవడం, జరిమానాలు విధించకపోవడం, కేసులు నమోదు చేయకపోవడం వెనుక అసలు కారణం ఏమిటన్న ప్రశ్నలకు సమాధానం కనిపించడం లేదు. ల్యాండ్ కన్వర్షన్ ప్రక్రియ కొనసాగుతోందనే కారణంతో అక్రమాలకు తాత్కాలిక రక్షణ కల్పిస్తున్నారా.? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండా కోట్ల రూపాయల వ్యాపారం సాగుతోందన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేవలం నోటీసులకే పరిమితం కావడం వెనుక ప్రభావశీలుల ఒత్తిళ్లు ఉన్నాయా.? రాజకీయ జోక్యం ఉందా.? లేక అధికార యంత్రాంగం కావాలనే ఆలస్యం చేస్తోందా.? అనే చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది.

స్థానికుల అభిప్రాయం ప్రకారం, అక్రమాలు జరిగాయని అధికారులు గుర్తిస్తే చట్ట ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం నోటీసులపై నోటీసులు.. చర్యలు మాత్రం గల్లంతు అన్న పరిస్థితి నెలకొనడంతో అధికారుల చిత్తశుద్ధిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.. ప్రజా కలం దినపత్రిక కథనం తర్వాత స్పందన వచ్చినా, ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో కనిపించే చర్యలు లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రెండో నోటీసు తర్వాతైనా అక్రమ ఇటుక బట్టీలపై ఉక్కుపాదం మోపుతారా.? లేక మరోసారి నోటీసులతోనే సరిపెడతారా.? అన్నది ఇప్పుడు పటాన్‌చెరు ప్రాంతంలో హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అక్రమాలు నిజమే..చర్యలు శూన్యం అనే విమర్శలు మరింత బలపడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు..

## నగర కష్టాలు తీర్చేందుకే ఫ్యూచర్ సిటీ

**కోటిన్నర జనాభాతో హైదరాబాద్ పై ఒత్తిడి**
**ఈనెల 10న సీఎం సభకు రావాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆహ్వానం**
**ఆర్ కె పురం, ఎన్టీఆర్ నగర్,**
**సరూర్ నగర్, డా.కాలనీ డివిజన్ల నేతలతో భేటీ**

మహేశ్వరం, జూన్ 08,(ప్రజా కలం)

తెలంగాణ ప్రజానీకంలో సగభాగం హైదరాబాద్ నగరంలోనే ఉంటున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈనెల 10న సాయంత్రం 4 గంటలకు ఫ్యూచర్ సిటీలో సీఎం రేవంత్ రెడ్డి గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆర్కేపురం, ఎన్టీఆర్ నగర్, సరూర్ నగర్, డాక్టర్స్ కాలనీ డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కొత్తపేట పాపడమ్స్ హోటల్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కె ఎల్ ఆర్



మాట్లాడుతూ జిహెచ్ఎంసి డివిజన్ నాయకులు క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులను కలిసి సిఎం రేవంత్ రెడ్డి సభకు రావాలని ఆహ్వానించాలని చెప్పారు. నగర జనాభాకు ట్రాఫిక్ కష్టాలు, మౌలిక వసతుల కొరత తీర్చేందుకు భారత్ ఫ్యూచర్ సిటీ దోహదపడుతుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ భవనం, స్కిల్ యూనివర్శిటీ భవనాల ప్రారంభోత్సవాలకు పుర ప్రముఖులు, పార్టీ నాయకులు, సంక్షేమ పథకాల లబ్దిదారులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు అందరూ వేలాది తరలిరావాలని కిచ్చెన్నగారు విజ్ఞప్తి చేశారు.

## పోచంపల్లి అర్బన్ బ్యాంక్ కి బెస్ట్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు అవార్డు చైర్మన్ తడక రమేష్

భూదాన్ పోచంపల్లి జూన్ 8 ( ప్రజా కలం )

పోచంపల్లి అర్బన్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ కి బెస్ట్ అర్బన్ కో-ఆపరేటివ్ , బెస్ట్ చైర్మన్ అవార్డులు బహుకరణ. జాతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సంవేళన 2026 అట్టహాసంగా జూన్ 5 నుంచి జూన్ 7 వరకు లక్నో పట్టణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా భారతరత్న సహకారిత సమ్మన్ -2026 వరకు సంబంధించిన ప్రతిష్టాత్మకమైన అవార్డులు ప్రధానోత్సవంలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు బెస్ట్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్, బెస్ట్ చైర్మన్ ఆఫ్ ద ఇయర్ తడక రమేష్ బెస్ట్ ట్రీూా మేనేజ్మెంట్ అవార్డులను లక్నోలో నిర్వహించారు. లక్నో ఎమ్మెల్యే పూకాన్ చేతుల మీదుగా బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, సీఈవో సీత శ్రీనివాస్ అవార్డులు అందుకున్నారు. బ్యాంకు దిన దిన అభివృద్ధి చెందుతూ ప్రతి సమత్సరం అవార్డులకు గెలుపొందడం పట్ల ఖాతాదారులు, వాటాదారులు సిబ్బంది హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలే హరి శంకర్, సూరపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, బిట్టు భాస్కర్, మక్తాల నరసింహ పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులుగా ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులుగా భారత లావకుమార్

భూదాన్ పోచంపల్లి జూన్ 8 ( ప్రజా కలం )

పోచంపల్లి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఉప్పునూతల వెంకటేష్ యాదవ్,పట్టణ అధ్యక్షులుగా భారత లవ కుమార్ నియామకం .కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే బీర్ల చేతుల మీదుగా వీరిద్దరికి నియమ పత్రాన్ని జారీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీకి కట్టుబడి ఉంటానని ఎల్లవేళలా సేవలు చేస్తూ పోచంపల్లి మండల, పట్టణ లో ప్రతి కార్యకర్తని ఒక సైనికుల తయారుచేసి అభివృద్ధి రంగంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. పదవి సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాక మల్లేష్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మరి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మండల నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి మలిపెద్ది అమరేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## కన్యక పరమేశ్వరి రైస్ మిల్లులో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

భూదాన్ పోచంపల్లి, జూన్ 8 ( ప్రజా కలం )

పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో కన్యక పరమేశ్వరి రైస్ మిల్‌ను సోమవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లులో ధాన్యం కొనుగోలు, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియతో పాటు ప్రభుత్వ నిబంధనల అమలును పరిశీలించారు.

అధికారులు మిల్లు నిర్వహణపై వివరాలు తెలుసుకుని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియపై అధికారుల పరిశీలన రైస్ మిల్



నిర్వహణపై ఆరాతీశారు. వారి వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రమణి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డీటీ బాలమణి, శివరెడ్డిగూడెం సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, నాయకులు వారాల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 10న జరిగే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి:సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పిలుపు.

ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి తరపున జూన్ 10 నాడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నాను నిర్వహిస్తున్నామని కావున అట్టి ధర్నాలో కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే ఏసురత్నములు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినంక పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతం పెరిగిపోయి నిత్యవసర వస్తువుల ధరలు రెండు రెట్లు ఎక్కువ పెరగడం వల్ల ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, ధరలు పెరుగుతున్నాయి కానీ వారి ఆర్థిక పరిస్థితులు మాత్రం మెరుగవట్లేదని అన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com